జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 151 | హైదరాబాద్, ఆగష్టు 14 సోమవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# నెలరోజుల్లో రూ.లక్ష రుణమాఫీ చేస్తాం..

## మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్: సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు నెల రోజుల్లోగా రైతులందరికీ రూ.లక్ష రుణమాఫీ చేస్తామని ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ గ్రామంలో రైతువేదిక, బుడగ జంగాల కమ్యూనిటీ హాల్, గ్రామ పంచాయతీ భవనం, మహిళా మండలి భవన్, మురికి కాలువల నిర్మాణ పనులకు జడ్పీ చైర్మన్ రోజాశర్మతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అంతకు ముందు పీఏసీఎస్ చైర్మన్ ముల్కల కనకరాజు పొలంలో నాలుగెకరాల ఆయిల్ పామ్ సాగు కోసం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి ఇతోధికంగా గ్రామ వీఓఏలు రూ.1016 విరాళంగా అందించారు. మహిళలకు మంత్రి స్త్రీనిధి చెక్కులను అందజేశారు.

**నేడు కైకిలోళ్లు దొరకని పరిస్థితి..**

ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ నాడు తెలంగాణలో కైకిలి దొరకని పరిస్థితి ఉందని, నేడు తెలంగాణలో కైకిలోళ్లు దొరకని పరిస్థితి నెలకొన్నదన్నారు. బాయికాడ మీటర్లు పెడుతామని బీజేపీ, మూడుగంటల కరెంటు చాలని కాంగ్రెస్ చెబుతుంటే మీకు వెన్నంటే నేనున్నానని ధైర్యంగా మూడు పంటలు పండించాలని రైతులకు సీఎం కేసీఆర్ ధీమా ఇస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ మరోసారి ఆశీర్వదించాలని మంత్రి హరీశ్‌రావు కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుకు ఎలాంటి తిప్పలు లేవని, కేసీఆర్‌తో ప్రతీ రైతుకు భరోసా దొరికిందన్నారు. కష్టపడి కాళేశ్వరం కట్టి కాల్వ తీస్తే ఇబ్రహీంనగర్ పెద్ద చెరువు నిండిందన్నారు. 30ఏళ్ల నుంచి చెరువునిండగా చూడని మీరు.. ఇగ బతికున్నంత కాలం ఎండిపోవడం చూడరని స్పష్టం చేశారు. ఇబ్రహీంనగర్–మందపల్లి పెద్దవాగుపై 6 వరకూ చెక్ డ్యామ్‌లు నిర్మించుకోవడంతో ఏటా పదిసార్లు చెక్ డ్యాములు పొంగుతున్నాయని ఇదే మనం సాధించిన గొప్పమార్పుగా చెప్పుకొచ్చారు.

**ఢిల్లీ నగరంలోనే కరెంటు కోతలు..**

ఇబ్రహీంనగర్‌లో గతేడాది వానాకాలం1682 ఎకరాలు, ఈ యాసంగిలో 1890 ఎకరాల వరినాట్లు వేశారని, గ్రామంలో 15 మంది రైతు కుటుంబాలకు రైతుబీమా అందించినట్లు చెప్పారు. ఢిల్లీ నగరం, ఇతర రాష్ట్రాల్లో కరెంటు కోతలు ఉన్నాయని, తెలంగాణలో మాత్రం 24 గంటలు నాణ్యమైన కరెంటు సరఫరా చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్సేనన్నారు. దేశానికే ధాన్యాగారంగా తెలంగాణ రాష్ట్రం మారిందని, పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు తెలంగాణలో పండించిన బియ్యం కావాలని కోరుతున్నారని వెల్లడించారు. ఆయిల్ పామ్ సాగు విరివిగా చేసేందుకు రైతులు ముందుకొస్తే ప్రభుత్వం తరఫున సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఎక్కడికెల్లినా సిద్దిపేట అంటే మీ గౌరవం, ప్రతిష్ట పెంచానని.. ఈ గౌరవం, ప్రతిష్ట మీరిచ్చిందేనని, దీన్ని కాపాడాల్సిన బాధ్యత మీదేనన్నారు. ఎన్నికలంటే ఐదేళ్లకోసారి వచ్చే వాళ్ల మోజు, మాయలో పడొద్దని, కష్టాల్లో ఎప్పుడూ మీ వెంట ఉంటున్న తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. తనపై ఉంచిన ప్రేమ, ఆదరాభిమానాలు కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రామ ప్రజల కోరిక మేరకు కావాల్సిన పనులు వెంటనే మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.




# తెలంగాణకు అమిత్ షా రాక..!



హైదరాబాద్, : తెలంగాణలో ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలని భావిస్తున్న బీజేపీ ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో ఆ పార్టీ అగ్రనేతలు పర్యటించేలా ప్లాన్ చేసింది. తాజాగా బీజేపీ అగ్రనేత, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన ఖరారైంది. ఈ నెల 27న అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. అదే రోజున ఖమ్మంలో భారీ సభ నిర్వహించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే అమిత్ షా పర్యటన రాష్ట్రంలో రెండు సార్లు వాయిదా పడింది. బిపర్‌జాయ్ తుఫాన్ కారణంగా ఒకసారి, మణిపూర్ అల్లర్లు, వర్షాకాల పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో మరోసారి అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దయింది. అసెంబ్లి ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో తెలంగాణలో పర్యటించాలని బీజేపీ రాష్ట్ర నేతలు అమిత్‌షాకు పదే పదే విన్నవించారు. అసెంబ్లి ఎన్నికలకు ఇక నాలుగు నెలల సమయమే ఉండడంతో అమిత్ షా రాష్ట్ర పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

# హిమాచల్ ప్రదేశ్‌లో విరిగిపడిన కొండచరియలు ..

## రహదారుల మూసివేత



సిమ్లా : హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో ఆదివారం కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో జాతీయ రహదారి 205ని మూసివేసినట్లు అధికారులు తెలిపారు. కొండచరియలు విరిగిపడటంతో రెండు ట్రక్కులు, ఒక కారు ధ్వంసమయ్యాయని అన్నారు. జూన్ 24 నుండి ఇప్పటివరకు వర్షపాతం, వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల మరణించిన వారి సంఖ్య 223కి చేరినట్లు అధికారులు తెలిపారు. 295 మంది గాయపడ్డారని అన్నారు. సుమారు 800 నివాసాలు ధ్వంసమయ్యాయని అన్నారు. రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. వర్షం కారణంగా మరికొన్ని రహదారులను కూడా బ్లాక్ చేసినట్లు తెలిపారు. కన్లోగి సమీపంలోని టుటికండి–ఫాగ్లి బైపాస్‌ను, కార్ట్ రోడ్, బయోలియా సమీపంలోని మెహ్లీ–బడగావ్–షోఘి రహదారిని, హీరానగర్ సమీపంలోని జాతీయ రహదారి 205ని బ్లాక్ చేసినట్లు సిమ్లా పోలీసులు తెలిపారు. రాష్ట్రంలో మరో రెండు రోజుల భారీ వర్షాలు కురవవచ్చని భారత వాతావరణ శాఖ (ఐఎండి) హెచ్చరించింది.

# మోదీ డ్రామా కంపెనీలో చేరడం మేలు : మల్లికార్జున్ ఖర్గే



రాయ్‌పూర్ : ప్రధాని నరేంద్ర మోదీతో పాటు బీజేపీ లక్ష్యంగా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుప్పించారు. చత్తీస్‌గఢ్‌లోని జంజ్గిర్–చంపా జిల్లాలో జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ కాషాయ పార్టీపై విరుచుకుపడ్డారు. ప్రజలకు ఎలాంటి మేలు చేయని మోదీ తామే అన్నీ చేశామని ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు.ప్రధాని పార్లమెంట్‌లో కూర్చునే బదులు డ్రామా కంపెనీలో చేరాలని హితవు పలికారు. రెండు నెలలుగా మణిపూర్ భగ్గుమంటుంటే ఈశాన్య రాష్ట్రంపై నోరు మెదపని మోదీ నెహ్రూజీపై సెటైర్లు వేస్తారని మండిపడ్డారు. మోదీ అన్నీ తానే చేశానని చెప్పుకుంటాడని, చత్తీస్‌గఢ్‌లో విద్యుత్, స్కూళ్లు మోదీ ప్రధాని అయ్యాకే వచ్చాయా అని ఖర్గే ప్రశ్నించారు. తాము ఏర్పాటు చేసిన స్కూళ్లలో మోదీ, అమిత్ షా చదువుకున్నారని, వారేమైనా లండన్, ఆక్స్‌ఫర్డ్‌లో చదివారా అని నిలదీశారు. గత 70 ఏండ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని వారు ప్రశ్నిస్తారని, దేశంలో ప్రతి ఒక్కటీ తామే ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని, ఎన్నో నిర్మాణాలు చేపట్టామని ఖర్గే చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ చేసిన పనులను బీజేపీ తమ ఘనతగా చెప్పుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని మండిపడ్డారు. చైనా యుద్ధం గురించి పదేపదే ప్రస్తావించే బీజేపీ పాకిస్తాన్‌ను ఇందిరాగాంధీ రెండుగా విభజించిన విషయాన్ని విస్మరిస్తారని అన్నారు. కాషాయ పాలకులు ఓ పక్షిని కూడా వేటాడలేరని, ఇందిరా గాంధీ చొరవతో ఏర్పడిన బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామిక ప్రభుత్వాలు ఏలుబడిలో ఉన్న విషయాన్ని గుర్తెరగాలన్నారు.



## మండలంలో పర్యటించిన జిల్లా మలేరియా అధికారి



బోనకల్ ఆగస్టు 13 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ ఆదివారం పర్యటించారు. మండలంలో జరుగుతున్నటువంటి మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రోగ్రాంలో భాగంగా జరుగుతున్నటువంటి ఇంటింటి సర్వేలో భాగంగా రావినూతల, గార్లపాడు గ్రామాలలో సందర్శించారు. సర్వే నిర్వహిస్తున్నటువంటి ఆశా కార్యకర్తలకు తగు సూచనలు ఇచ్చారు. ఆశాలు మందులు వేసినటువంటి వ్యక్తులతో మాట్లాడి ఆ మాత్రలు వేసుకోవడం వలన బోదకాలు రాకుండా నివారించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ స్రవంతి, హెల్త్ సూపర్వైజర్ ఎం దానయ్య, బ్రీడింగ్ చెక్కర్ వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్తలు దుర్గ, గద్దె తులసి పాల్గొన్నవారు.

## బొడ్రాయి పండుగకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డిని ఆహ్వానించిన రాయపోల్ గ్రామ సర్పంచ్



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 13 ప్రజా పాలన ప్రతినిధి రాయపోల్ గ్రామంలో నిర్వహించే బొడ్రాయి పండుగ ఉత్సవానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి గారిని ఆహ్వానించిన రాయపోల్ గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రాయపోల్ గ్రామంలో ఆగస్టు 18,19,20 వ తేదీలలో గ్రామంలో ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించే గ్రామా నాభిశిల (బొడ్రాయి) విగ్రహా పునః ప్రతిష్టాపన కార్యక్రమానికి రావాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువనాయకులు చిలుక మధుసూదన్ రెడ్డి గారిని ఆదివారం మధ్యాహ్నం కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించిన గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి, లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పాశం నర్సింహాగౌడ్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానితులను పోలీసులకు అప్పగింత



దస్తురాబాద్, ఆగస్టు 13 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని రేవోజిపెట్ గ్రామంలో ఆదివారం ఇద్దరు వ్యక్తులు అనుమానంగా తిరగడంతో గ్రామస్తులు వెంటనే అప్రమత్తం అయ్యి వారిని పట్టుకోని పోలీసులకు సమాచారం అందించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... మహారాష్ట్రలో ఉన్న స్వచ్ఛంధ అనాథ పిల్లల ఆశ్రమం పేరిట మధ్యప్రదేశ్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు డబ్బులు వసూళ్ళు చేస్తున్నారు అని, అలాగే మొన్న జగిత్యాల జిల్లాలో ఇలాంటి వ్యక్తులు చిన్న పిల్లలను కిడ్నాప్ చేసినట్లు పేర్కొన్నారు. భయంతో దస్తురాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి కి సమాచారం అందించినట్లు తెలిపారు. దీనితో పోలిసులు వెంటనే అక్కడి చేరుకొని స్థానిక పోలీసు స్టేషన్ కు ఆ వ్యక్తులను తరలించారు. వారిపై పూర్తి విచారణ చేస్తున్నామని ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. వివిధ కారణాలతో గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు తిరుగుతారు అని వారిని నమ్మవద్దని కొత్త వ్యక్తులు, పరిచయం లేని వారు వస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసు కానిస్టేబుల్ రవి,సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్‌కు వెంటనే నూతన భవనం నిర్మించాలి

**బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్**

అసిఫాబాద్ జిల్లా ఆగస్టు 13 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టల్లోకి నూతన భవనాలు నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ అన్నారు. ఆదివారం బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ తో కలిసి జనకాపూర్ బీసీ బాయ్స్ హాస్టల్ ని సందర్శించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని, విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో ఏకాగ్రతతో చదివి దేశానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, అదేవిధంగా క్రీడలలో రాణించాలన్నారు. జిల్లా నాయకులు గద్దల ప్రణయ్ మాట్లాడుతూ గతంలో కూడా బీసీ సంఘం ఆధ్వర్యంలో రూప్నర్ రమేష్ ఆదేశాల మేరకు బీసీ హాస్టల్లకు పీడ సామాగ్రి అందజేశామన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరిపురంలో అట్టహాసంగా 1993 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



వికారాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): దివంగత మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి స్వగ్రామమైన వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రం సిరిపురం గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అట్ట హాసంగా జరిగింది. సుమారు 55 మంది పాల్గొన్న ఈ కార్యక్రమం లో వారందరు తమ చిన్నప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని అనుభూతి పొందారు. ఒకరికొకరు పలకరింపులు అప్పటి అటవిడుపులు, ఆట పాటలు, చిలిపి చేష్టలు గుర్తు చేసుకున్నారు.ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ పిల్లోడీ లక్ష్మయ్య ఫౌండేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తమ్మలి రమేష్, మర్పల్లి మండల పరిషత్తు అధ్యక్షులు భట్టు లలిత తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ సంఘ సేవకులు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జర్నలిస్ట్ యూనియన్ మాజీ సలహాదారులు డాక్టర్.పిల్లోడి.లక్ష్మయ్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.పూర్వ విద్యార్థుల సమక్షంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమం కోసం చేసిన సేవలను పిల్లోడీ లక్ష్మయ్య,అభినందనీయం అన్నారు మర్రి శ్రీదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీరన్న, రాంరెడ్డి,భట్టు రమేష్ ,నిర్మల, బారతమ్మ, వీణ, ఉపాధ్యాయులు రాంచెందర్ రాజు, వడ్ల మల్లయ్య,అయ్యావెుల్ల కిష్టయ్య,సర్దర్ మీయ్య వీరేశం ( భారతదేశం సైనికుడు మొగులయ్య ) ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రయోజనం కోసం ఎన్నో విషయాలు తెలుసుకునే అవకాశం కూడా వుంటుందని అన్నారు మీరు మంచి ప్రయోజనం కోసం పనిచేయడం మంచిది అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు తదితరులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ క్యాంపనింగ్



చేవెళ్ల: (ప్రజాపాలన) :రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం,మొయినాబాద్ మండల పరిధిలోని వేడిపల్లి గ్రామంలో టిపిసిసి సభ్యులు చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ దర్శన్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జి.నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచార (క్యాంపెనింగ్) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ.. .....,BRS ప్రభుత్వం చెస్థున్న మబ్బు పతకాలను ఇక్కడున్న ప్రజల్లోకి తిసుకెల్లి వివరించామన్నారు.. నాటి నుండి నేటి వరకు మనకు ఎం అభిరుద్ది జరిగింది ఎం హామిలు ప్రజలకు .. హామిలె అవ్థున్నాయి కాని అవి అమలు కావడం లేదన్నారు.. తెలంగాణలో నిరాశతొ నిరుద్యోగులు ఉద్యోగాల విక్రయాలు,పెపర్ లికెజ్ లు ఇలా అనెక మంది విద్యర్థులు నిరాశపడ్డారన్నారు.. ఇచ్చిన హామిలు అమలు లెవు రైతులకు గిట్టూ బాటు ధర లెక,క్రిమిసంహారక మందులలొ సబ్సిడి లెక ఎక్కువ ధరలకు విక్రయిస్థున్న దలారులు పట్టించుకొని ప్రభుత్వమని మండిపడ్డారు.. ఇదే విధంగా ప్రతి గ్రామంలో.. BRS,BJP పార్టి చెస్థున్నా ఈ అవినితిని.. ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువజన కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ సమన్వయ కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయణ రెడ్డి.నియోజకవర్గ నాయకులు సున్నపు వసంతం.టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్ .చేవెళ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి.నవాబుపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటయ్య .మొయినాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాణయ్య.చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి .PACS చేర్మెన్లు చంద్రారెడ్డి.గోనే ప్రతాపరెడ్డి .దేవర వెంకటరెడ్డి.ఏ బ్లాక్ అధ్యక్షులు మల్లారెడ్డి.టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్.ఎంపీటీసీలు పట్నం రామ్ రెడ్డి .కేబుల్ రాజు.సర్పంచ్ ప్రవీణ్ కుమార్.మాజీ సర్పంచులు బి సత్యనారాయణ .రాములు .వాసుదేవ్ .యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రెటరీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి కృష్ణంరాజు . స్టేట్ జాయింట్ సెక్రెటరీ గణపురం ప్రసాద్.చేవెళ్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపల్లి పెంటారెడ్డి,చేవెళ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ .నాయకులు పి శ్రీనివాస్ రెడ్డి.మర్రి రవీందర్ రెడ్డి .సత్యనారాయణ.జంగయ్య .శేఖర్.మల్లేష్.బి కుమార్.రాజేష్,మహేందర్ రెడ్డి,మహేష్,కుమారి.రమేష్.హమీద్.అనిల్,రాములు,రమేష్,కె.వెంకటేష్,జైపాల్ రెడ్డి,కె కుమార్,విష్ణువర్ధన్ రెడ్డి,శంకర్ మొయినాబాద్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు –ఫిరంగి భాస్కర్, మహేందర్ రెడ్డి,గుర్రాల భాస్కర్,వంశీధర్ రెడ్డి,దేవదాస్.నరేందర్ గౌడ్,జీవన్ కుమార్.భరత్,నరేందర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,మహేష్,చాకలి వినోద్,మల్లేష్,వీరేందర్ రెడ్డి,నవీన్ రెడ్డి,తలారి నరేష్,వివిధ గ్రామాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కిక్కు!



**(మొదటి పేజీ తరువాయి)**

రాగా శుక్రవారం ఒక్కరోజే 8 వేల 491 దరఖాస్తులు వచ్చాయి. గతంలో కేవలం దరఖాస్తులపైనే సర్కారుకు రూ.1357 కోట్లు రాగా ఈసారి దరఖాస్తులపై రికార్డు స్థాయిలో రూ.2 వేల కోట్లపైనే రావచ్చని ఎక్సైజ్ శాఖ లెక్కలు వేస్తోంది. 2011 జనాభా లెక్కల ఆధారంగా ఆరు స్లాబుల్లో లిక్కర్ దుకాణాల లైసెన్స్ ఫీజును ఆబ్కారీ శాఖ నిర్ణయించింది. ఐదు వేల లోపు జనాభా కలిగిన ప్రాంతాల్లో ఫీజు రూ.50 లక్షలుండగా 20 లక్షలకుపైగా జనాభా ఉన్న ప్రాంతాల్లో ఫీజు అత్యధికంగా కోటి పది లక్షల రూపాయల ఫీజు నిర్ణయించారు.

## ఐ.డి.ఓ.సి. టోర్నమెంట్ విజేత పోలీస్

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్**



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 12, ప్రజాపాలన :నిరంతర పని ఒత్తిడి, అవిశ్రాంత విధి నిర్వహణలో కలిసిపోయిన ప్రభుత్వ ఉద్యోగులకు ఉపశమనం, మానసిక ఉల్లాసం కోసం నిర్వహించిన ఐ. డి. ఓ. సి. టోర్నమెంట్ లో పోలీస్ శాఖ విజేతగా నిలిచిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. ఈ నెల 12, 13 తేదీలలో జిల్లాలోని నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కాలనీ లోని ప్రగతి స్టేడియంలో నిర్వహించిన ఐ. డి. ఓ. సి. టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో డి. సి. పి. సుధీర్ రామ్నాథ్ కేకన్, మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్ తో కలిసి పాల్గొని విజేతగా నిలిచిన పోలీస్ శాఖకు అందించడంతోపాటు రన్నర్ గా నిలిచిన పురపాలక శాఖకు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కలుగుతుందని, అనునిత్యం ప్రజా సేవలో నిమగ్నమై ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడం కోసం ప్రభుత్వ ఉద్యోగులు అహర్నిశలు విధులు నిర్వహించడం జరుగుతుందని, ఇటీవల జిల్లాలో నెలకొన్న వరద పరిస్థితులలో అధికారులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ విశిష్ట సేవలు అందించారని అన్నారు. మానసిక ఒత్తిడి, పని ఒత్తిడి నుంచి బయటపడేందుకు ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థలాన్ని కేటాయించడం హర్షణీయం: ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): కాపు సామాజిక వర్గానికి హైదరాబాద్ మహానగరంలో ఏడెకరాల స్థలాన్ని కేటాయించడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్ అన్నారు. జూబ్లీహిల్స్ నందగిరి హిల్స్ లోని ఆయన నివాసంలో కాపు వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు యాళ్ళ వరప్రసాద్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మీరు తెలుగు రాష్ట్రాలకు చెందిన కాపు సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాపు సంఘాల నాయకులు తోట చంద్రశేఖర్ ను ఘనంగా సన్మానించారు. స్థల కేటాయింపులో తోట కృషి అభినందనీయమని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం కుల, మతాలకతీతంగా పరిపాలన సాగిస్తూ అన్ని వర్గాలకు తగిన ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే అడిగిన వెంటనే నగరం నడిబొడున ఉన్న గచ్చిబౌలి ప్రాంతంలో కాపు భవన నిర్మాణానికి స్థలం కేటాయించి తన ఔదార్యాన్ని చాటుకున్నారని అన్నారు. కాపుల పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక వర్గానికి చెందిన సమస్యలను ప్రాంతాలకు అతీతంగా అక్కడి పాలకుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవడంలో అందరూ కలిసి రావాలని తోట కోరారు.

## పేద ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలు








చేవెళ్ల ఆగస్టు 13, (ప్రజా పాలన ):పల్లె పల్లెకు ఆరోగ్య రథం కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య సేవలను నియోజకవర్గంలోని ప్రజలు ఉపయోగించుకోవాలనిఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు..ఆదివారం చేవెళ్ల నియోజకవర్గంవర్గం నవపేట్ మండలం చించల్ పేట్ ఎమ్మెల్యే స్వగ్రామంలో ఆరోగ్య రథం ప్రారంభించారు, అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసారు..ఈ సందర్భంగావారు మాట్లాడుతూఆరోగ్య రథం పేద ప్రజలకు సంజీవినీ వరం లాంటిదని ఆసుపత్రికి కూడా పోలేని వాళ్లకు ఇది గొప్ప వరమని నేరుగా మన గ్రామానికి హాస్పటల్ వచ్చిందని అన్నారు. గౌరవ ఎంపీ రంజిత్ రెడ్డి గారు తన సొంత నిధులతో ఆరోగ్య ప్రారంభించారు. ఈ ఆరోగ్య రథన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొవలని కోరారు. తెలంగాణ ప్రభుత్వము సంక్షేమానికి తో పాటు వైద్య ఆరోగ్యానికి కూడా పెద్దపీట వేసిందని అన్నారు. చేవెళ్లల్లో వంద పడకల ఆసుపత్రి మంజూరు అయిందని గుర్తు చేశారు. మరియు దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు,ఆసరా పింఛన్లు, రైతుబంధు, రైతు బీమా,తాగునీరు,సాగునీరు కొదవ లేకుండా ఉందని ఇదంతా కేసిఆర్ గారి కృషి వల్ల బంగారు తెలంగాణ నిర్మిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో. మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ వివిధ మండలాల్లో అధ్యక్షులు జడ్పిటిసిలు ఎంపిటిసిలు సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు


## పదవులకు వన్నెతెచ్చిన ఘనత కమ్యూనిస్టు పార్టీలది


**సిపిఎం మండల పార్టీ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు**



బోనకల్ ఆగస్టు 13 ప్రజా పాలన ప్రతినిధి:పదవులకే వన్నె తెచ్చిన ఘనత కమ్యూనిస్టులకు ఉన్నదని,ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రజా పోరాటాల్లో మధిర నియోజకవర్గ ప్రజలు పాల్గొనాలని కోరుతూ ఆదివారం రావినూతల గ్రామంలో కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో పాలక పార్టీలతో పోరాడి ప్రజా సమస్యల పరిష్కరించిన ఘనత కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులకు దక్కుతుందని వారు అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు మంజూరు చేయాలని రైతాంగానికి పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, రైతులు సరిపడా పంట నిలవలు నిలువ చేసుకోవడానికి గోదాములు నిర్మించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేయాలని, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ,గిరిజనులకు గిరిజన బంధు అమలు చేయాలని, వ్యవసాయ కార్మికులకు వ్యవసాయ కార్మిక బంధు ప్రకటించాలని, ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుగులోతు పంతు, గండు సైదులు, మందా వీరభద్రం, భానోత్ నాగేశ్వరరావు, ప్రజాసంఘాల నాయకులు భాణోతు దేవ్ సింగ్, ధరావత్ బుజ్జి ,ధరావతు.అచ్చమ్మ ధరావతు తావిరియా, బానోతు సరోజ ధరావతు సీత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షునిగా హిసాముద్దీన్





శంకరపట్నం ఆగస్ట 13 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షునిగా కేశవపట్నం గ్రామనికి చెందిన మహమ్మద్ హిసాముద్దీన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా యూత్ అధ్యక్షులుపడాల రాహుల్ నియామక పత్రాన్ని అందజేశారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణకి, టిపిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్, శంకరపట్నం మండల అధ్యక్షుడు బసవయ్య, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలందరికీ హిసాముద్దీన్ ధాన్యవాదాలు తెలియజేసారు.

# నాలుగో సారి ఓటమి భయంతో జడ్పీ చైర్మన్ కమల్ రాజు జిమ్మిక్కులు



బోనకల్, ఆగస్టు 13 ప్రజాపాలన ప్రతినిధి: మధిర నియోజకవర్గంలో నాలుగోసారి ఓటమి భయంతో కమల్ రాజు జిమ్మిక్కులు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు అన్నారు. పార్టీ కండువాలు కప్పుకున్న వారికి సంక్షేమ పథకాలకు అర్హులంటూ నయా మోసానికి పాల్పడుతున్నాడంటూ, పాతవారికి కండువాలు కప్పి టిఆర్ఎస్ నాయకులు మేకపోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారంటూ,ప్రభుత్వ పథకాలను పార్టీలకు సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాల్సిన ప్రజాప్రతినిధులే వారిని ప్రలోభాలకు గురి చేస్తూ తమ పార్టీ కండువాలు కప్పుకున్న వారికి సంక్షేమ పథకాలు ఇస్తామంటూ గత కొన్ని రోజులుగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల దళిత వాడల్లో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా పర్యటన చేస్తూ దళితులను, బీసీలను, మైనార్టీలను మీకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన దళిత బంధు, బీసీ బందు, గృహలక్ష్మి వీటితోపాటు మరికొన్ని పథకాలు రావాలంటే బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోవాలంటూ ప్రలోబాలకు గురిచేస్తున్నారు. గతంలో తమ పార్టీలో ఉన్న వారికే మరోసారి కండవాలు కప్పుతూ ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు. ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మూడుసార్లు సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేతిలో మూడుసార్లు ఓటమి పాలయ్యారని, ఏదోరకంగా మండల ప్రజలకు దగ్గర అవ్వాలని చేసే నీ ప్రయత్నాలకు మండల ప్రజలు సరైన గుణపాఠం చెబుతారనీ అన్నారు.గతంలో బోనకల్ గ్రామం నుంచి భట్టి విక్రమార్కకు 250 ఓట్ల మెజార్టీ తెచ్చిన ఘనత మాకు ఉందని మళ్ళీ వచ్చే ఎన్నికల్లో రెట్టింపు మెజార్టీని తీసుకొస్తామని అందుకు బోనకల్ గ్రామ ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారని సవాల్ విసిరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందించేంతవరకు కాంగ్రెస్ పార్టీ తరఫున పోరాటం ఉంటుందని గాలి దుర్గారావు మండల ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గుగులోత్ రమేష్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు మరీదు శ్రీను, ఉపాధ్యక్షుడు వరికోటి వెంకటి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అన్నపాక అరుణ్ మెంబర్ మంద రవి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె భూమేష్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం



మంచిర్యాల టౌన్, ఆగష్టు 13, ప్రజాపాలన : ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం ఆదివారం శ్రీహర్ష డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సీనియర్ కన్సల్టెంట్ కార్డియోలజిస్ట్ శ్రీధర్ కస్తూరి సహాయ సహకారాలతో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్ హైదరాబాద్ మెడిలైఫ్ హాస్పిటల్స్ మంచిర్యాల గొంగళ్ళ శంకర్ పల్లె భూమేష్ నల్ల శంకర్ జగ్గారి సంజీవ్ ఖాజా మియా మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరంలో కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ, న్యూరాలజీ, జనరల్ మెడిసిన్ మొదలగు విభాగాలలో 1000 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు ఎమ్మెల్సీ దండే విఠల్ లు మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాల వల్ల హైదరాబాదు లాంటి దూర ప్రాంతాలకు వెళ్లలేని పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య వైస్ చైర్మన్ ముఖేష్ గౌడ్ ఐ సి డి ఎస్ అత్తి సరోజ కౌన్సిలర్లు మినాజ్ గాదే సత్యం హరికృష్ణ రవీందర్ రావు పోరెడ్డి రాజు తాజుద్దీన్ డాక్టర్లు పార్థసారథి ప్రశాంత్ శ్రీనాథ్ అపర్ణ అనిరుద్ సోహేల్ అఖిల్ కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ చందర్ తేజావత్ వాలంటీర్లు గా శ్రీహర్ష కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు మాత్రమే గృహ లక్ష్మి పథకం వర్తించేలా చేయాలి

**ఆమ్ ఆద్మీ పార్టీ మధిర అసెంబ్లీ ఇంఛార్జి గంధం పుల్లయ్య**



బోనకల్ ఆగస్టు 13 ప్రజా పాలన ప్రతినిధి:మధిర నియోజక వర్గ పరిధిలో బోనకల్ మండల కేంద్రంలో స్థానికంగా ఉన్న ఎస్టీ, బీసీ కాలనీల్లో ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ మధిర అసెంబ్లీ ఇంఛార్జి గంధం పుల్లయ్య విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికం గా ఇల్లు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి గుర్తించటం కోసం పర్యటిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని యేళ్ళుగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని, మభ్య పెట్టీ తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిందని, ఇప్పటికైనా గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేస్తామని చెప్పటం అభినందనీయం అని ఏదైతే హామీ ఇచ్చేరో గృహ లక్ష్మి పథకం క్రింద అర్హులైన పేదలను మాత్రమే గుర్తించి వారి సొంతింటి కలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ పర్యటన లో భాగంగా గద్దే వెంకటేశ్వర్లు, మాలోతూ చాంప్లి, మలోతు సాంబా,మలోతు బాలు,వేల్పుల.ప్రమీల, బానోతు నాగమ్మ,భూక్యా జాను,కుటుంబాలు ఇల్లు లేక ఇబ్బంది ఎదుర్కొంటున్నారని గృహ లక్ష్మి పథకం ప్రక్రియలో భాగంగా వారికి ఖచ్చితం గా ఇల్లు నిర్మించాలని వారి ఇంటి నిర్మాణ లకు స్థానిక అధికారిక పార్టీ లీడర్స్ అండగా ఉండాలని తెలియ చేశారు.

## తీజ్ పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి



అబ్దుల్లా పూర్ మెట్టు ప్రజాపాలన ప్రతినిధి: మండలం జన్మరం కాలనీలో స్థానిక బంజారా నాయకుల ఆహ్వానం మేరకు తీజ్ (పండుగ)కార్యక్రమం లో పాల్గొన్న టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఇబ్రహీంపట్నం ముద్దు బిడ్డ మల్ రెడ్డి రంగారెడ్డి . ఈ కార్యక్రమం లో ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, జడ్పీటీసీ బింగి దాస్ గౌడ్, స్థానిక ఎంపీటీసీ తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ పంది పెంటయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బుర్ర చంద్రం గౌడ్, దాసు గౌడ్, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కౌన్సిలర్ లు, కోశిక ఐలయ్యా కాకుమాను సునీల్, మేతరి అనురాధ,దర్శన్న క్క శివలింగం గౌడ్,కో ఆప్షన్ మెంబెర్ గౌస్ పాషా,గ్యార భగవాన్ దాస్, ఎంఆర్ఎఫ్ యువసేన భాస్కర్ చారి, బుర్ర గోవర్ధన్, కాలనీ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎస్.ర్ టీమ్ ఆధ్వర్యంలో రక్తదానం



మంచిర్యాల టౌన్, ఆగష్టు 13, ప్రజాపాలన : ప్రేమ్ సాగర్ రావు ఇస్లాంపుర పి. ఎస్.ర్ టీమ్ ఆధ్వర్యంలో ఆదివారం రక్త దానం చేసిన మొహమ్మద్ సాదిక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల పట్టణం లోని అమృత ఆసుపత్రిలో కిడ్నీ పేషంట్ కు అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం వుండడం వల్ల పి.ఎస్.ర్ టీమ్ యూత్ అజహర్ ను కుటుంబ సభ్యులు సంప్రదించగా పి.ఎస్.ఆర్ టీమ్ ఆక్టివ్ కార్యకర్త మొహమ్మద్ సాదిక్ కి కాల్ చేయగా వెంటనే స్పందించిన రక్త దాత అమృత్ బ్లడ్ బ్యాంక్ లో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రహీమ్ బ్లడ్ ఆర్గనైజర్ అబ్దుల్ రహీమ్ మొహమ్మద్ ఖైసర్ అజహర్ సాదిక్ తాజ్ ఇర్ఫాన్ సాహిల్ తాజ్ సద్దాం అవేజ్ అబ్రార్ మున్న ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ నియోజకవర్గం అధ్యక్షుడి ఎన్నిక




తిమ్మాపూర్ ఆగస్ట్ 13 ప్రజాపాలన రిపోర్టర్: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షులుగా బెజ్జంకి ఆంజనేయులు నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కట్కూరి మల్లేశం తెలిపారు. మండలంలోని ఎల్.ఎం.డి. కాలనీలో ఆదివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ సమావేశానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ హాజరై మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల సంక్షేమం కొరకు సంఘం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం మానకొండూరు నియోజకవర్గం కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గాజుల స్వామి, ఉపాధ్యక్షులుగా నాగేల్లి ఆంజనేయులు, శ్రీనివాస్, సిరిసిల్ల అనిల్, దాసరి అంజి, కోశాధికారిగా మోదంపల్లి గణేష్ కుమార్, సహాయ కార్యదర్శిగా సంతోష్, సిరికొండ సాగర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎలుకపల్లి సుధీర్, గోనె విష్ణు, కార్యవర్గ సభ్యులు కొంపల్లి సతీష్, సాగర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తారని పేర్కొన్నారు.

## రాజకీయ యుద్ధభేరి సభకి తరలిన పద్మశాలీలు



శంకరపట్నం ఆగస్టు 13 ప్రజాపాలన రిపోర్టర్: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో నిర్వహిస్తున్నా రాజ్యాధికార సాధన కోసం పద్మశాలి రాజకీయ యుద్ధభేరి పద్మశాలి ఆత్మగౌరవ సభకి శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామ పద్మశాలి సంఘం నాయకులు ఒడ్నాల కోటేశ్వర్ బస్సు యాత్రను ఆదివారం ప్రారంభించి పద్మశాలీల ఐక్యత వర్ధిల్లాలని నినదీస్తూ కోరుట్ల కి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీనివాస్, మురళి, దుస్సా శంకరయ్య, శ్రీనివాస్ జగన్, మహేష్, నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

సోమవారం 14, ఆగష్టు 2023

# యంగ్ ఇండియా ఏ దారిలో?

నినాదాల వెంట నిప్పుల వాగై కదిలారు. భావజాలాల జాతరలో ఊరేగింపులయ్యారు. ఇదే అదను కదిలిరమ్మన్నప్పుడల్లా ఉత్తుంగ తరంగాలై పరుగులు పెట్టారు. వెలుగుల కోసం రంగుల జెండాలన్నీ యువ భారతం ఎగురవేసింది. ఏడు దశాబ్దాల జాతి ప్రయాణంలో ఎన్నో సందర్భాల్లో నిప్పురవ్వలై మండిన మన నవతరం ఏ దారెంట నడవాలి? విపణి వీధిలో విజేతలుగా నిలవడంతో పాటు, దేశం ప్రతి మూలలో ఉషోదయానికి కొత్త దారిని అనుసరించక తప్పదు. అందుకే ఇటీవల చాలా సందర్భాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతరానిదేనని పదే పదే చెప్తున్నారు. ఎన్నో ఉద్యమాలు, భావజాల ప్రయోగాలు భారతదేశంలో జరిగాయి. మార్క్సిజం, మావో ఆలోచన విధానం, లోహియా వాదం, జేపీ నినాదం, గాంధేయవాదం, అంబేద్కరిజం, కాషాయ సిద్ధాంతం ఇలా ఎన్నో భావజాలాల విస్తరణకు విరామమెరుగని వాహికలుగా దేశ యువతరం పనిచేసింది. సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వాల మార్పు వెనుక ప్రభావవంతమైన పాత్ర యువతరమే పోషించింది. ఏ దేశ ప్రగతికైనా, ఏ జాతి వికాసానికైనా నవతరమే వెన్నెముక అనే వాస్తవం ఎరుగని వారెవ్వరుండరు. నవతరాన్ని సరైన దారి లో నడిపించగలిగితే, పరిణతి పువ్వులై వికసించే భౌతిక పరిస్థితులు కల్పించగలిగితే, దేశంలో ఇంటింటా ఆనందం కొలువై తీరుతుంది. ఆ దిశగా మన దేశ పాలకులు యువ భారత్‌ను నడిపించే ప్రయ త్నం చేశారా? నిరాశ లేని, నూతన ఆవిష్కరణలకు దారి దీపాలుగా యువతరాన్ని తీర్చిదిద్దగలిగారా? అని అన్వేషిస్తే సమాధానం దొరకడం కష్టమే. మనం ఇప్పుడు జనాభా జాతరలో చైనాను దాటేశాం. ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశంగా జెండా పాతేశాం. స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ 2023 నివేదిక ప్రకారం భారతదేశ జనాభా 142.86 కోట్లు. ఇందులో పనిచేసే వయస్సులో (15 నుంచి 65 సం) ఉన్న జనాభా 68 శాతం. విపణిలో అత్యధిక జనాభానే కాదు, అధిక యువ జనాభా కలిగిన దేశం కూడా మనదే. ఈ యువశక్తిని ప్రపంచ మార్కెట్‌కు వినియోగదారులుగా మలుస్తున్నామా? ఉత్పత్తి శక్తులుగా తీర్చిదిద్దుతున్నామా అన్నదే మన పాలకులు ఆలోచించాల్సింది. కానీ, జాతి జనులు నమ్మిన జాతీయపార్టీలు పార్లమెంట్‌లో ఫ్లయింగ్ కిస్‌లపై వాదోపవాదాలు చేయడంలో బిజీగా ఉన్నారు. నిందా, ప్రతినిందా పర్వం నడిపిస్తున్నారు. ఒకరి పాపాలను మరొకరు తవ్వుకుంటున్న కాంగ్రెస్, బీజేపీలు రాజకీయ పురాతత్వ శాస్త్రాన్ని ప్రజలకు బోధిస్తున్నారు. ఈ పాలకులు నెత్తురు మండే, శక్తులు నిండిన నవతరానికి తొవ్వ చూపెడతారని ఎలా ఆశించగలం? ఈ రాజకీయపార్టీల వలలో చిక్కిన యువత పరిస్థితి ఆవుల కొట్లాటల మధ్య లేగదూడల కాళ్లు విరిగినట్టుగా మారింది. వసంతాన్ని ఆశిస్తే, వంచనను అందించారు ఈ దేశంలోని జాతీయపార్టీల నాయకులు. దాని పర్యవసానంగానే దాదాపు 25 శాతం నిరుద్యోగిత పాపం పాములా యువతరం మెడకు వేలాడుతున్నది. మౌలిక సదుపాయాలు, నిర్మాణాత్మక ప్రణాళికలు లేకపోవడం వల్ల స్వదేశీ పెట్టుబడులు కూడా విదేశాలకు ఎగిరిపోతున్నాయి. దేశం నుంచి మేధో వలస మాత్రమే కాదు సంపద వలస సాగుతోందని కేసీఆర్ ఆవేదన చెందడం వెనుక ఈ సత్యాలే సలుపుతున్నాయి. సకల సంపదల భారతదేశంలో శక్తియుక్తులున్న యువతకు కొదవేలేదు. కానీ, లోతైన పాలనాదృష్టి కొరవడిన రాజకీయ నాయకత్వం కారణంగా నవతరానికి అవకాశాల కోసం నిత్య సమరం తప్పడం లేదు. వాస్తవానికి ప్రగతే ప్రామాణికంగా ప్రభుత్వం ఉంటే పెట్టుబడులు, కంపెనీలు ఎలా వెతుక్కుంటూ వస్తాయనడానికి తెలంగాణ రాష్ట్రమే ఉదాహరణ. వినూత్న విధానాలతో పారిశ్రామిక వర్గాలను ఆకట్టుకోవడం వల్ల పెట్టుబడిదారులకు తెలంగాణ రాష్ట్రం దేశంలో ప్రధాన గమ్యంగా మారింది. ఎనిమిదేండ్లలోనే దాదాపు 25 లక్షల కోట్ల పెట్టుబడులు, 18 వేల పరిశ్రమలు, తద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగాలు తెలంగాణలో అందుబాటులోకి వచ్చి దేశ పారిశ్రామికరంగ చరిత్రలో వేగంగా, లక్ష్యాలకు మించి సాధించిన రాష్ట్ర ప్రభుత్వంగా తెలంగాణ నిలిచింది. వివిధ కారణాల రీత్యా అవకాశాలకు దూరంగా ఉన్న వర్గాల యువతకు కూడా పారిశ్రామిక ప్రగతిలో వాటా కల్పించడానికి టీ–ఐడియా, టీ–ప్రైడ్ పేరుతో ప్రత్యేక ప్రోత్సాహం అందించింది కేసీఆర్ సర్కార్. అనుమతుల కోసం విలవిలలాడే పద్ధతులకు చరమగీతం పాడి టీఎస్ ఐపాస్‌ను అమలుపరిచింది తెలంగాణ ప్రభుత్వం. ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ ద్వారా ఖాయిలా పడ్డ 334 చిన్న పరిశ్రమలకు తిరిగి ఊపిరి పోశారు కేసీఆర్. మూతపడిన రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ, సిర్పూర్ కాగజ్‌నగర్ పేపర్ మిల్లు, కమలాపూర్ రేయాన్స్ ఫ్యాక్టరీలను మళ్లీ తెరిపించారు. ఇలా ఎన్నో పాలనాచర్యల వల్ల ఐటీనే కాదు ఆటోమొబైల్, ఏరోస్పేస్, ఔషధ రంగాల్లో కూడా పెట్టుబడుల ప్రవాహం సాకారమైంది. తెలంగాణతో పాటు దేశ యువకుల కలలను, నైపుణ్యాలను సంపదగా స్టార్టప్ కంపెనీలు పండించ గలుగుతున్నాయి. ఇవేకాదు, దళితబంధు ద్వారా అణగారిన జాతుల యువతరాన్ని స్వయం ఉపాధి రంగంలో విజేతలుగా నిలుపుతూ కొత్త చరిత్రకు కేసీఆర్ ప్రభుత్వం పురుడుపోసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలా దేశ అధికార పీఠం మీద కూర్చున్న పార్టీలు, ప్రభుత్వాలు పనిచేసి ఉంటే ఏడున్నర దశాబ్దాల స్వతంత్ర భారతదేశం ఎన్ని విజయాలు సాధించి ఉండేదో కదా! విరాటుని కొలువులో పాండవుల మాదిరిగా విదేశాల్లో భారతీయ నవతరం ఉపాధి కోసం ఆశ్రయం పొందే పరిస్థితి ఉండేదే కాదు. చేతుల్లో పట్టాలు, కండ్లల్లో కన్నీటి కుండలు ఇండియాలో ఇంకా ఎంతకాలం? నవతరం న్యూ ఇండియా కోసం నవ్య మార్గంలో సాగే శపథం తీసుకోవాల్సిన చారిత్రక సందర్భం వచ్చింది. పాత ప్రభుత్వాలతో చితికిపోయిన ప్రజలు, కొత్త ప్రభుత్వాలతో చితికిపోకుంటే చాలని తెలంగాణ కవి చెరబండరాజు అన్నట్టు, దేశంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పెనం మీది నుంచి పొయ్యిలో పడేసేవారికి ఓటెయ్యని చైతన్యాన్ని ఊరూరా రగిలించే బాధ్యత యువకులు ఎత్తుకోవాలి. నూతన పారిశ్రామిక, ఉపాధి కల్పన విధానాలతో పాటు వ్యవసాయ విప్లవానికి బాటలు వేసే ఆలోచనను అందుకోవాలి. నెత్తురు, వెలుతురు కొల్పోతే, ఈ దేశంలో ఆనందం ఎండమావిగా మారిపోతుంది. అందుకే వెలుగుల కోసం నెత్తురు మండే శక్తులు యుక్తిగా నవ్యపథంలో అడుగులు వెయ్యాలి. యువశక్తిని ప్రేమించే కేసీఆర్ నాయకత్వంలో, నిర్దిష్ట ప్రణాళికలతో భారతదేశం అవసరాలు తీర్చే నాయకత్వ పటిమ కేసీఆర్‌లో తప్ప ఏ దేశ నేతలో ఉందని? అందుకే భావజాలాలను బద్దలుకొట్టి ఆచరణనే నూతన సిద్ధాంతంగా దేశం మూలమూలనా ప్రచారం చేపట్టాలి. ఇప్పుడు న్యూ ఇండియాకు యంగ్ ఇండియానే కాగడాగా మారి దారి చూపించాలి. దశాబ్దాల కిందటి సూత్రీకరణలు, ఆలోచనా విధానాలతో భారత్‌కు భారమే తప్ప లాభం లేదు. నేడు నవీన దేశానికి జనం జీవితాల్లోంచి ఏరుకున్న వాస్తవాల పునాదితో కొత్త ఎజెండా ఎత్తిపట్టాలి. నేడు మహారాష్ట్ర యువకులు అలాంటి ఉన్నత రాజకీయ తత్వానికి జై కొడుతున్నారు. కండ్లు నీవే, కాళ్లు నీవే అన్నట్టుగా తెలంగాణ యువతరం, దేశ నవ యువ లోకానికి నాయకత్వం వహించే యజ్ఞంలో తెలివైన పాత్ర పోషించాలి.

# పట్టణ జాతీయ ఉపాధి హామీ పథకం కావాలి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లాగే కేరళ రాష్ట్రంలో వామపక్ష ప్రభుత్వం 'అయ్యంకాళి పట్టణ ఉపాధి హామీ పథకం' అమలు చేస్తున్నది. డైరెక్టరేట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ కేరళ విభాగం ద్వారా ఈ పథకం అమలవుతుంది. సంవత్సరంలో సరిపడ పనులు లేనప్పుడు ఈ పథకం ద్వారా కుటుంబానికి వంద రోజులు పని కల్పించి పేదలను ఆదుకోవడం లక్ష్యం. నివాసం వున్న కార్పొరేషన్, మున్సిపాలిటీలలో పేర్లు నమోదు చేసుకున్న 15 రోజులకు జాబ్ కార్డులు ఇవ్వడం, పని కోసం దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో పని కల్పించడం జరుగుతుంది. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు రాకపోవడంతో అనేక జిల్లాల్లో పంట సాగు బాగా తగ్గింది. దీనివల్ల పట్టణాలకు వలసలు పెరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో పట్టణ పేదలకు పనులు కల్పించడాన్ని అత్యంత ప్రాధాన్యతాంశంగా ప్రభుత్వం గుర్తించాలి. పట్టణ ఉపాధి హామీ పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేంద్రంతో పోరాడాలి. వైసిపి తన ఎం.పి ద్వారా పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పట్టణ ఉపాధి హామీ పథకం బిల్లు చట్టంగా రావడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి. ఇతర రాష్ట్రాల లాగా మన రాష్ట్రంలో పట్టణ ఉపాధి పథకాన్ని ప్రవేశ పెట్టాలి. దేశంలో పట్టణ జనాభా పెరుగుతున్నది. ఈ జనాభా పెరుగుదలకు అనుగుణంగా పట్టణాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంలేదు. మరోవైపు వ్యవసాయంలో వస్తున్న మార్పులు పేదలను గ్రామాల నుండి పట్టణాలకు తరివేస్తున్నాయి. ప్రతి పట్టణంలో మురికివాడల సంఖ్య పెరిగిపోతున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న పట్టణ సంస్కరణలు పేద, దిగువ మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారాలు మోపుతున్నాయి. పట్టణాల్లోకి పెద్దఎత్తున చొరబడుతున్న కార్పొరేట్ సంస్థలు చిన్నచిన్న వ్యాపారాలను, స్వయం ఉపాధిని, చేతివృత్తులను చావుదెబ్బ తీస్తున్నాయి. ఇల్లు, తిండి, విద్య, వైద్యం లాంటి ఖర్చులు తలకు మించిన భారంగా మారాయి. వీటి వల్ల పట్టణాల్లో పేదరికం తీవ్రంగా పెరిగిపోతున్నది. సరైన తిండి కొరత, అప్పుల భారాలు, మానసిక ఒత్తిళ్ళ తీవ్రమవుతున్నాయి. దేశ జనాభాలో పట్టణ జనాభా సుమారు 38 శాతం వుంటుంది. పట్టణాల అభివృద్ధిలో కూలీల పాత్ర ప్రధానమైనది. కరోనా సమయంలో పట్టణ పేదలు తమ స్వగ్రామాలకు వెళ్ళడంతో పట్టణాలు ఎంతగా అల్లాడిపోయాయో చూశాము. దేశ స్థూల జాతీయ ఆదాయంలో పట్టణాల వాటా 62 శాతంగా వుందంటే అందులో ఈ శ్రామికుల కష్టం ముఖ్యమైనది. అలాంటి శ్రామికులకు పనులు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. యుపిఎ పాలనాకాలంలో వామపక్షాల ఒత్తిడితో తెచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పట్టణాల్లో అమలు చేయాలి. జాతీయ పట్టణ ఉపాధి హామీ పథకం కావాలి. పట్టణాల్లో పని చేయగలిగిన శ్రామికులకు సంవత్సరంలో వంద రోజుల పనిని చట్టబద్ధంగా కల్పించాలని సిపిఎం, వామపక్ష పార్టీలు అనేక సంవత్సరాలుగా కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కేరళలో సిపిఎం నాయకత్వంలోని వామపక్ష ప్రభుత్వం పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచింది. ఇటీవలే ముగిసిన పార్లమెంట్ సమావేశాల్లో అనంతపురం పార్లమెంట్ సభ్యుడు తలారి రంగయ్య ఆగస్టు 5న ...జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య పేరు మీద ...'జాతీయ పట్టణ ఉపాధి హామీ పథకం' కోసం ప్రైవేటు మెంబర్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టారు.

### పట్టణీకరణ–పేదరికం

బ్రిటీష్ పాలనా కాలంలో వారు అనుసరించిన విధానాల వల్ల దేశంలో పారిశ్రామికాభివృద్ధి జరగలేదు. తద్వారా పట్టణీకరణ చాలా అలస్యంగా ప్రారంభమై, నెమ్మదిగా అభివృద్ధి అయ్యింది. 1951 నుండి 2001 వరకు దేశంలో పట్టణాలు, నగరాల సంఖ్య 2125 మాత్రమే వున్నాయి. 2001 నుండి



2011 నాటికి 2771, ప్రస్తుతం సుమారు మూడు వేలకు పైగా నగరాలు వున్నాయి. 1971–81 మధ్య కాలంలో ప్రభుత్వ రంగం పెరగడం వల్ల 2001 వరకు పట్టణ జనాభా పెరుగుతూ వచ్చింది. ఆ తర్వాతి కాలంలో ప్రభుత్వ పారిశ్రామికాభివృద్ధి మందగించినప్పటికీ వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో యువత పట్టణాలకు రావడం పెరిగింది. ధనిక రైతుల్లో కొందరు పట్టణాల్లో స్థిరపడడం, వారి పిల్లలు చదువుల కోసం పట్టణాలకు రావడం ఆ తర్వాత అక్కడే స్థిరపడడం పెరిగింది. దళితులు తమపై కొనసాగుతున్న అణచివేత, కుల వివక్ష నుండి తప్పుకోవడానికి పట్టణ ప్రాంతాలకు వచ్చి స్థిరపడుతున్నారు. వీటితోపాటు పట్టణాల్లోకి పరిసర గ్రామాలను కలపడం వల్ల కూడా పట్టణ జనాభా పెరిగింది. పెరుగుతున్న జనాభాకు పని కల్పించడం, నివాసాలు ఏర్పాటు చేయడం ప్రభుత్వాల బాధ్యత. దేశవ్యాప్తంగా పట్టణాల్లో 2 కోట్ల ఇళ్ల కొరత వున్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. వీరికి నివాసాలు ఏర్పాటు చేసి, పనులు కల్పించకుండానే 100 స్మార్ట్‌సిటీలు నిర్మించేందుకు రూ.7,000 కోట్లు ఖర్చు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్ణయించింది. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే బాటలో రూ.1,000 కోట్లను స్మార్ట్‌సిటీస్ మిషన్‌కు కేటాయించింది. పాలకుల దృష్టిలో అభివృద్ధి అంటే స్మార్ట్‌సిటీల నిర్మాణం మాత్రమే. దేశంలో నిరుద్యోగం గత 40 సంవత్సరాల్లో ఎన్నడూ లేనంతగా ఈ కాలంలో పెరిగిపోయి చదువుకున్న నిరుద్యోగులకు తోడు పనులు కోల్పోయిన వారు పెరిగిపోతున్నారు. 2022 మార్చి 14న జాతీయ గణాంకాల బ్యూరో విడుదల చేసిన లెక్కల ప్రకారం పట్టణ నిరుద్యోగం 12.6 శాతం, మహిళల నిరుద్యోగం 14.3 శాతంగా వుంది. వాస్తవంగా ఈ సంఖ్య 20.8 శాతం పైగా వుంటుందని నిపుణుల అంచనా. దీనికి తోడు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, అతి తక్కువ వేతనాలు, భద్రత లేని ఉపాధి... పట్టణ పేదలను పీడిస్తున్న అతి పెద్ద సమస్యలు. మన రాష్ట్రంలో పట్టణ జనాభా 2011 లెక్కల ప్రకారం 33.36 శాతం. 2000– 2011 మధ్యలో పట్టణ జనాభా 7 శాతం పెరిగింది. 2029 నాటికి 43 శాతానికి చేరుకుంటుందని అంచనా వేశారు. ప్రస్తుతం 17 కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 31 నగర పంచాయితీలు మొత్తం 125 పట్టణాలు వున్నాయి. ఇందులో 1,46,10,410 మంది నివసిస్తున్నారు. ప్రభుత్వం గుర్తించిన 5,409 మురికివాడల్లో మొత్తం పట్టణ జనాభాల్లో 18 శాతం మంది ఇక్కడ నివసిస్తున్నారు.

### పట్టణ పేదల పరిస్థితులు

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క కొత్త పరిశ్రమ రాలేదు. గతంలో వున్న రైస్ మిల్లులు, ఆయిల్ మిల్లులు, చేనేత మగ్గాలు, ఆక్వా, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు వేల సంఖ్యలో మూతబడి లక్షల మంది ఉపాధి కోల్పోయారు. వున్న కొద్దిపాటి పనులకు తీవ్రమైన పోటీ పెరిగి కూలీ రేట్లు తగ్గడం, పనిదినాలు తగ్గడం జరుగుతుంది. పట్టణ పేదల్లో అత్యధికమంది ఆధారపడిన రంగం భవన నిర్మాణం. మాల్స్, ఇవెంట్ మేనేజ్‌మెంట్, విద్య, వైద్య సర్వీసులు, రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ ఏజంట్లుగా, గిగ్ కార్మికులుగా, టూరిజం, ట్రాన్స్‌పోర్ట్, ప్రయివేటు ఆఫీసులు, కన్సల్టెన్సీలు, ఇంటి పని లాంటి రంగాల్లోనే కొద్దిమంది ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. 1993 నుండి 2012 వరకు దేశవ్యాప్తంగా వస్తూత్పత్తి రంగంలో కేవలం 60 లక్షల ఉద్యోగాలు మాత్రమే కొత్తగా వచ్చాయి. మన రాష్ట్రంలో 2016, 2017, 2018 సంవత్సరాల్లో వరుసగా విశాఖలో సిఐఐ భాగస్వామ్యంతో ప్రపంచ పారిశ్రామిక సదస్సులు జరిగాయి. ఒక్క 2017 లోనే రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రైవేట్ కంపెనీల మధ్య రూ.10.54 లక్షల కోట్ల విలువ చేసే 655 ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందాల వల్ల 22 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం 2023 మార్చి 3,4 తేదీలలో మరోసారి పారిశ్రామికవేత్తల అంతర్జాతీయ సదస్సును విశాఖపట్నంలో నిర్వహించింది. ఈ సదస్సు ద్వారా 2 లక్షల నుండి 10 లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించడం లక్ష్యంగా ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ సదస్సుల వల్ల కొత్తగా పెట్టుబడులు రాలేదు, ఉపాధి అవకాశాలు పెరగలేదు. వచ్చిన అరకొర పెట్టుబడులు సోలార్, విండ్ మిల్లు లాంటి విద్యుత్ ఉత్పత్తిలో వచ్చాయి. ఈ రంగాల్లో ఉపాధి అవకాశాలు అతి తక్కువ. కొద్దిమంది నిపుణులకు మహా నగరాల్లో ఐ.టి రంగం లాంటి సేవరంగాల్లో ఉపాధి దొరికింది. కాని పట్టణాల్లోని నైపుణ్యం లేని, లేదా అర్ధ నైపుణ్యం వున్న శ్రామికుల పరిస్థితి ఏమిటీ? వీరికి పని కల్పించకుండా కొనుగోలు ఎలా పెరుగుతుంది? రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుంది ?

### కేరళ పట్టణ ఉపాధి హామీ పథకం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లాగే కేరళ రాష్ట్రంలో వామపక్ష ప్రభుత్వం 'అయ్యంకాళి పట్టణ ఉపాధి హామీ పథకం' అమలు చేస్తున్నది. డైరెక్టరేట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ కేరళ విభాగం ద్వారా ఈ పథకం అమలవుతుంది. సంవత్సరంలో సరిపడ పనులు లేనప్పుడు ఈ పథకం ద్వారా కుటుంబానికి వంద రోజులు పని కల్పించి పేదలను ఆదుకోవడం లక్ష్యం. నివాసం వున్న కార్పొరేషన్, మున్సిపాలిటీలలో పేర్లు నమోదు చేసుకున్న 15 రోజులకు జాబ్ కార్డులు ఇవ్వడం, పని కోసం దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో పని కల్పించడం జరుగుతుంది. 5 కి.మీ లోపు పని చూయించలేకపోతే వేతన రేటుకు అదనంగా 10 శాతం వేతనం ఇస్తున్నారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న వారిలో 50 శాతం మంది మహిళలు. కేరళ తరహాలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు పట్టణ ఉపాధి పథకాలను అమలు చేస్తున్నాయి. మధ్యప్రదేశ్‌లో 'ముఖ్యమంత్రి యువ స్వాభిమాన్ యోజన', ఒడిషాలో 'ఉన్నతి పట్టణ వేతన ఉపాధి', జార?ండ్‌లో 'ముఖ్యమంత్రి శ్రామిక్ యోజన', హిమాచల్ ప్రదేశ్‌లో 'ముఖ్యమంత్రి శహరీ అజీవిక గ్యారంటీ యోజన', తమిళనాడులో 'తమిళనాడు అర్బన్ ఎంప్లారువెంట్ స్కీమ్' అమలవుతున్నాయి. రాష్ట్ర విభజనలో భాగంగా రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల అమలు, రాజధాని నిర్మాణం, పోలవరం నిర్వాసితుల సమస్య ఇలా ఏ ఒక్కటీ కేంద్రం నుండి సాధించలేని నిస్సహాయ స్థితిలో మన రాష్ట్ర పాలక, ప్రతిపక్షాలు వున్నాయి.

మరోవైపు వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో సాగు విస్తీర్ణం క్రమంగా తగ్గుతుంది. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు రాకపోవడంతో అనేక జిల్లాల్లో పంట సాగు బాగా తగ్గింది. దీనివల్ల పట్టణాలకు వలసలు పెరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో పట్టణ పేదలకు పనులు కల్పించడాన్ని అత్యంత ప్రాధాన్యతాంశంగా ప్రభుత్వం గుర్తించాలి. పట్టణ ఉపాధి హామీ పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేంద్రంతో పోరాడాలి. వైసిపి తన ఎం.పి ద్వారా పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పట్టణ ఉపాధి హామీ పథకం బిల్లు చట్టంగా రావడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి. ఇతర రాష్ట్రాల లాగా మన రాష్ట్రంలో పట్టణ ఉపాధి పథకాన్ని ప్రవేశ పెట్టాలి. నగదు బదిలీ పథకాలు అమలు చేసి అవే సర్వస్వం అనుకుంటే సరిపోదు. ప్రజలకు పనులు కల్పించి, ఆత్మాభిమానంతో జీవించేలా చూడాలి.

# నిప్పు నిద్దరోయింది!

అడవి కోయిలై వచ్చెనంట
తూటనే పాటల్లే మార్చి
కొమ్మ కొమ్మకు చేర్చెనంట
పాటనే ఉరుమల్లే జేసి

ఊరుఊరున ఉరిమెనంట
గాడితప్పిన గడిల నొసటన
చరమగీతిక రాసెనంట
వీరుడొక్కడు పుట్టినాడని
తెలుగు నేలే మురిసెనంట

మీసమోలే మెరిసినాడని
ఛాతిపొంగగ చాటెనంట!
కాలుకడిగి కాలిగజ్జెను
కానుకోలె ఇచ్చెనంట
ముల్లుగర్రను కట్నమిచ్చి
నల్లగొంగడి కప్పెనంట

విప్లవమ్మే విట్టలన్నతో
వియ్యమందిన వైనమంట!
పదులకాలము పదును పెట్టి
పాటనే ఖడ్గమ్ము చేసి
హెచ్చుతగ్గుల నిగ్గదీసిన

విచ్చుగొంతుక అలసిపోయెను
సెలవు కోరుతు నిష్క్రమించెను!
గుండె లోపల గుడిని కట్టి
పాటనే ఇక కొలుతుమంటని!
గద్దరన్న ఇక పాటరూపునే

ముద్దరోలే నిలుచునంటని!
మాట ఇస్తిమి నమ్మి సెలవిక!
వేలగొంతుకలై వచ్చు నమ్మిక
వీరుడా! పోయిరమ్మిక!

– ప్రతాప చంద్రశేఖర్

# మణి ప్రవాళం

ఉఖ్రుల్ కొండపై మళ్లీ విరబూస్తాయా,
షిరోయ్ లిల్లీలు?
మరి, పరిమళానికి థంగ్–టా
ఆత్మరక్షణ కల్పించేనా కత్తి ఝుళిపించి?
తెల్లనివో, నల్లనివో మేఘాలు
ఈశాన్య ఆకాశంలో మళ్లీ
కమ్ముకుంటాయా?

మరి, ఆగంతుకులు పగులగొట్టిన
చంద్రుడ్ని
లోక్టక్ లేక్‌పై వేలాడదీసేదెవరు?
వెన్నెలను నెమరేసుకునే ఇంఫాల్ నది
మలుపు మలుపులో ముఖం
దాచుకుంటోంది
మరి, తేలే ఫుండిస్ ద్వీపాలపై వెళ్లి

వెలిగించగలరా ఎవరైనా చిరుదివ్వెలు?
భయం ముసురు కమ్మిన తోటలో
చెంగున ఎగిరే లేళ్ల గుంపు
మాంస ఖండాలై తెగిపడుతోంది
మరి, రాసలీల నాట్యాలిక చేసేదెవరు?
పంజరమెరుగని నాంగిన్ పక్షి
పొడవాటి తోకను దాచుకోలేక
ఒడలు ఎరుపెక్కి కమిలిపోతోంది
మరి, ఆ కన్నీటికి దోసిలి ఒగ్గేదెవరు?
భరతమాత సిగలో తురిమిన

బంగరు భూమి బుగ్గిబుగ్గయిపోతోంది
మరి, అభిషేక ప్రియులై
జడలు విప్పి తాండవమాడేదెవరు?
పదచిత్ర అర్థాల గురించి
ప్రాథేయపడకండి
నిస్సిగ్గుగా అబద్ధం తొడలు కొడుతోంది
మరి, నిజం కోసం నివురై నగ్నంగా
నిలిచేదెవరు?

– దేశరాజు

## బోధన్ మాల మహానాడు నూతన కార్యవర్గం ఎన్నిక





హైదరాబాద్ 13 ఆగస్టు ప్రజాపాలన: మాల మహానాడు బోధన్ నూతన కమిటీ ఎన్నిక జరిగినట్లు జి చెన్నయ్య మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తెలిపారు. ఆదివారం నాడు నిజామా బాద్ జిల్లాలోని బోధన్ తాలుకా రైస్ మిల్లర్స్ యజమానుల సంఘం కార్యాలయంలో మాల మహానాడు సమావేశం కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఇటీవల మరణించిన మాల జాతి ముద్దు బిడ్డ ప్రజా యుద్ధనౌక గద్దర్ కు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. గద్దర్ కాంస్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీగా నేరేడు రవిని నియామకం జరిగింది. అదేవిధంగా మాల మహానాడు బోధన్ డివిజన్ నూతన కమిటీలో భాగంగా బోధన్ డివిజన్ ప్రసిడెంట్ గా మాదాస్తు శ్రవణ్ కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శిగా మచుకూరు దేవేందర్,డివిజన్ వైస్ ప్రెసిడెంట్ లు గా సంజీవ్, కారం స్వామి,సహాయ కార్యదర్శి దాసరి శ్యామ్,ప్రచార కార్యదర్శిగా అనంతయ్య,కోశాధికారిగా జడిగా బస్వంత్,సలహాదారులుగా పల్నాటి యాదగిరి, సాలెను సంజీవ్,సహాయ కార్యదర్శిగా రాహుల్ తదితరులను నియమించారు. ఈ సందర్భంగా గ్రామ,మండల స్థాయి కమిటీలు వేసి మాల మహానాడు సంఘం బలో పేతానికై కృషి చేయాలని ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక నేతలు చెన్నయ్య ని మన్నె శ్రీధర్ ని శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్య శ్రీధర్ రావు మాల మహానాడు సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్లయ్య, హంస అధ్యక్షులు అంగరి ప్రదీవ్,న్యాయవాది ఈశ్వర్, గ్రామ, మండల స్థాయి నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వంశరాజ సంఘం సభ్యులు



ప్రజాపాలన ప్రతినిధి :కొందుర్గు తెలంగాణ రాష్ట్ర వంశరాజ్ సంక్షేమ సంగం రాష్ట్ర అధ్యక్షులు ఇరిగిజ్జ మురళి కృష్ణ వంశరాజ్ జెనరల్ సెక్రటరీ సిందం పాండు వంశరాజ్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు ధీమ గణేష్ మంత్రి మల్లారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. వంశరాజ్ ల పలు సమస్యలను చర్చించడం జరిగింది. ముఖ్యంగా పాత పేరు ఇక ముందు రాకుండా చూడాలని అలాగే రాష్ట్ర కార్యాలయం నిర్మాణానికి సకరించాలని కోరడం జరిగింది. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ మన బారాసా ప్రభుత్వం పేదల సంక్షేమ%శీ% కోసం కట్టుబడి ఉందని మన ముఖ్య మంత్రి కెసిఆర్ బోలా శంకరుడని సబ్బండ వర్గాలకు న్యాయం చేస్తున్నాడని మీ సమస్యలుకూడా కచ్చితంగా తీరుస్తామని సానుకూలంగా స్పందించడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్నవారు పెద్దలు శ్యామల సాయిలు నిమ్మల వీరన్న ఎల్లయ్య వేణు గోపాల్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఎం ఎస్ పి ముఖ్య కార్యకర్తలు సమావేశం

**ముఖ్య అతిథిగా మహాజన సోషలిస్ట్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి క్యాసారం శంకర్ రావు మాదిగ ఎమ్మార్పీఎస్ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ**



చేవెళ్ల: (ప్రజాపాలన) : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండల కేంద్రంలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగాఎమ్మెస్పి చేవెళ్ల నియోజకవర్గ ఇంఛార్జి క్యాసారం శంకర్ రావు మాదిగ. ఎమ్మార్పీఎస్ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీల రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఏబిసిడి వర్గీకరణ సాధన కోసం ఆగస్టు మూడో వారంలో హైదరాబాద్ లో జరగబోయే మాదిగల మరోవిశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి ప్రతి మాదిగ ఉపకులాలు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివ శంకర్ మాదిగ,జిల్లా కో కన్వీనర్ భానుప్రసాద్, శ్రీనివాస్. రాంచందర్పె ం.టయ్య. తిరుపతి. మల్లేశం. తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీకి సెలవులు..?




అదిలాబాద్, ఆగస్టు 13: సెలవులొస్తే ఏ విద్యార్థి అయినా ఎగిరి గంతేస్తాడు. హాస్టల్లో చదివే విద్యార్థులైతే ఇంటికి వెళ్లేందుకు ఛాన్స్ దొరికిందంటూ.. ఫ్రెండ్స్‌తో కలసి షికారుకు వెళ్లొచ్చంటూ మురిసిపోతారు.. కానీ బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు మాత్రం సెలవులెందుకు ఇచ్చారో తెలియక అయోమయానికి గురవుతున్నారు. కాలేజీకి వచ్చివారం కూడా పూర్తికాక ముందే ఇంటికి వెళ్లాలంటూ ఉన్నతాధికారులే గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కొంచెం ఇష్టంగా ఇంకొంచం కష్టంగా ఇంటి దారి పట్టారు విద్యార్థులు. అయితే అలా వెళుతున్న విద్యార్థులంతా వారంలోగా రిఫ్రెష్ అయి కాలేజీలో క్యాంపస్ లైఫ్‌ను జాలీగా ఎంజాయ్ చేస్తూ.. ఉన్నత చదువులపై ఫోకస్ పెట్టేలా సిద్ధం అయి వచ్చేందుకే ఈ హాలీడేస్ అంటోంది అక్కడి అధికార యంత్రాంగం. ఒక్కసారిగా స్వేచ్ఛ ప్రపంచం నుండి బందిఖానాలోకి వచ్చామనే ఫీలింగ్‌తో కాకుండా బంగారు భవిష్యత్ వైపు అడుగులు వేసేందుకు అపూర్వ అవకాశం అని బావించి సిద్దమై రమ్మంటోంది. నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో పియుసి-1 విద్యార్థులకు కొత్త సెలవులు ప్రకటించారు. అవే హోమ్ సిక్ హాలీడేస్.. అంటే ఇంటి మీద బెంగ పెట్టుకున్నారు.. వెళ్లిరండి అని. ఒకటి కాదు, రెండు కాదు.. ఐదు రోజుల పాటు హాయిగా గడిపి రండి అని టాటా బైబై చెప్పింది ట్రిపుల్ ఐటీ. కారణం మూడు రోజుల క్రితం జాదవ్ బబ్లూ అనే పీయూసీ వన్ విద్యార్థి ఆత్మహత్య చేసుకుని చనిపోవడం. ఆ విద్యార్థి మరణ వార్తతో ఆందోళనకు గురైన తోటీ స్నేహితులు ఎక్కడ చదువుపై ఫోకస్ పెట్టరో అన్న టెన్షన్‌లో హోమ్ సిక్ సెలవులను ప్రకటించింది ట్రిబుల్ ఐటీ యాజమాన్యం. ఉన్నపళంగా 14 వందల మంది విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి.. శుక్రవారం రోజున ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి, ట్రిపుల్ ఐటీ ఇన్చార్జి విసి వెంకటరమణ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో భేటీ అయ్యారు. పదో తరగతి వరకు ఇంటి వద్ద ఉండి చదువుకున్న విద్యార్థులు 10 రోజుల క్రితమే ట్రిబుల్ ఐటీలోకి కొత్త బ్యాచ్‌గా ఎంట్రీ ఇవ్వగా.. అంతలోనే విషాద వార్త వినాల్సి రావడంతో కొందరు విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. పల్లెటూరి వాతవరణం నుండి వచ్చిన విద్యార్థులు ట్రిపుల్ ఐటీలోని పెద్దపెద్ద భవనాలు, విశాలమైన ప్రాంగణంలో కొంత కొత్తగా, మరికొంత ఒత్తిడిగా గడిపారు. అలాగే గత వరుస ఆత్మహత్యల ఘటన నేపథ్యంలో ట్రిపుల్ ఐటి యాజమాన్యం దిద్దుబాటు చర్యలకు దిగింది. భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్, విసి అధ్యాపకులు ఇతర సిబ్బందితో శుక్రవారం ప్రత్యేకంగా చర్చించారు. విద్యార్థులకు కాస్త రిలాక్స్ అవసరమని గుర్తించిన ట్రిపుల్ ఐటీ ఉన్నతాదికారుల హోమ్ సిక్ హాలీడేస్ రూపంలో విద్యార్థులను ఇంటికి పంపారు. విద్యార్థులు తిరిగి వచ్చేలోగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామని.. ఈ ఏడాది నుండి ఒక కంప్లైంట్ బాక్స్‌ను ఉంచనున్నామని.. ఇందులో కంప్లైంట్ వేస్తే ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లి పరిష్కరిస్తామని చెపుతున్నారు. మరో వైపు అత్యంత ఫోకస్ చేయాల్సిన అంశంగా విద్యార్థుల ప్రవర్తన, మానసిక ఒత్తిడిని గుర్తించేందుకు ప్రతి విద్యార్థి మొబైల్‌లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్‌తో రూపొందించిన సేవ్ లైఫ్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేయనున్నారు. ప్రతి శనివారం లోకల్ విద్యార్థులతో కలిసి వీసి విత్ విలేజ్ విజిట్.. ప్రతినెలలో ఒక కాలేజీ ఫెస్ట్, స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ఎక్కువగా ఉండేలా దృష్టి పెట్టనున్నారు.

## గజ్వేలు నుంచి ఈటెల పోటీ..?



మెదక్, ఆగస్టు13 :రానున్న ఎన్నికల్లో ఈటెల రాజేందర్ గజ్వేల్ నుంచి పోటీ చేయించాలని బిజెపి అధిష్టానం యోచిస్తున్నట్టు తెలుస్తోంది. అధికారికంగా తెలంగాణ బిజెపి జాబితారానప్పటికీ ముఖ్యమంత్రి కెసీఆర్ స్వంత నియోజకవర్గం గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఈటెలను నిలబెట్టాలని పార్టీ వర్గాలు యోచిస్తున్నట్టు సమాచారం. ఈటెల బీఆర్ఎస్ ను వీడి వేరే బిజెపిలో చేరడానికి గల కారణాలను కాసేపు పక్కన పెడితే... అసలు కేసీఆర్ కి, ఈటలకు మధ్య ఇంత దూరం ఎందుకు వచ్చింది అనే విషయం ఇప్పటికీ ఇంకా ఎవరికీ అంతుబట్టడం లేదు. ఒకప్పుడు ఈటెల కెసీఆర్ కు అత్యంత సన్నిహితుడు. వైద్య, ఆరోగ్య శాఖ వంటి ప్రాధాన్యం ఉన్న శాఖను కేసీఆర్ ఈటెలకు కట్టబెట్టారు. ఎక్కడ తేడా వచ్చిందో తెలియదు గానీ సడెన్ గా మంత్రిపదవి నుండి తొలగించారు. ఈ పరిణామం ఈటెల వర్గీయుల్లో ఆందోళన నెలకొనేలా చేశాయి. ఈటెల సైతం అదే స్థాయిలో కేసీఆర్ పై యుద్ధాన్ని ప్రకటించారు. ఇది చాలా మందికి ఆశ్చర్యపరిచింది. రెండు దశాబ్దాల పాటు ఈటెల కేసీఆర్ అడుగులో అడుగు వేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెరాస శాసన సభా పక్ష నేతగా కూడా ఈటెల పనిచేసారు. టిఆర్ఎస్ లో నమ్మిన బంటు ఈటెల. అటువంటిది ఆయన్ని పార్టీ నుంచి బయటకు పంపారు కెసీఆర్. వాస్తవంగా 2019లో ఈటెల చేసిన వ్యాఖ్యలు కెసీఆర్ ను ఇబ్బందుల్లో పడేసింది. గులాబీ జెండాకు యజమానులు ఎవరూ ఉండరనే వ్యాఖ్యలు దుమారం రేపాయి. టీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే యజమానులు ఈటెల నర్మగర్భంగా చెప్పారు. టిఆర్ఎస్ పార్టీ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీగా మారిపోయిందని పలు సందర్భాల్లోఈటెల ఆరోపించారు. కుటుంబ పార్టీగా మారిపోయిందని ఈటెల విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈటెల కుమార్తె పెళ్లి జరిగింది. ఆ పెళ్లికి ఇసుక వేస్తే రాలనంత జనం వచ్చారు. పార్టీ క్యాడర్ తో వివిధ పార్టీలకు చెందిన నేతలు పలువురు వచ్చారు. కొందరు పనిగట్టుకుని ఈటల బలప్రదర్శనగా అభివర్ణించారు. ఆర్టీసీ సమ్మె విషయంలో కూడా ఈటల బాహాటంగా కార్మికులకు మద్దతు ఇచ్చారు. ఈటెల , కేసీఆర్ తో ప్రత్యక్ష యుద్ధానికి దిగినట్టయ్యింది. అప్పట్నుంచి ఈటెల వచ్చే ఎన్నికలలో కేసీఆర్ ప్రాతినిద్యం వహిస్తున్నగజ్వేల్ నుంచి పోటీ చేస్తానని ప్రకటిస్తూ వచ్చారు. ప్రత్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన కేసీఆర్ ఉండకపోవచ్చన్న వార్తలు వినిపిస్తున్నాయి.

## కిం కర్తవ్యం.. కమలంలో మధనం

హైదరాబాద్, ఆగస్టు 13 :తెలంగాణలో పొలిటికల్ హీట్ పెరుగుతోంది. అన్ని పార్టీలు వారి వారి వ్యూహరచనలో నిమగ్నమయ్యారు. ఢిల్లీలో జరిగిన మీటింగ్ లో అమిత్ షా 100 రోజుల యాక్షన్ ప్లాన్ డిసైడ్ చేయడం మిషన్ 75 టార్గెట్ గా పనిచేయాలని దిశ నిర్దేశం చేయడం జరిగింది కాని దాన్ని ఆచరణలోకి మాత్రం ఇంకా రాష్ట్ర నాయకత్వం తీస్కొని రాలేకపోతుంది. కొద్దిరోజులుగా యాక్టివిటీ అనుకున్నంత స్థాయిలో జరగకపోవడమే అని శ్రేణులు భావిస్తున్నాయి. ఈ విషయాన్ని కాషాయ పార్టీ నేతలే చెప్పుకోవడం గమనార్హం. కర్ణాటక ఎన్నికల్లో బీజేపీ ఓటమి తెలంగాణపై తీవ్ర ప్రభావం చూపింది. ఒక్కసారిగా పార్టీ స్తబ్దుగా మారింది. ఇదంతా ఒక ఎత్తు అయితే అధ్యక్షుడి మార్పు నేతలందరికి షాక్ లో పడేసింది. పార్టీ అన్నాక మార్పులు చేర్పులు సహజమని భావించి ముందుకు వెళ్దామని అనుకున్నప్పటికీ చెప్పుకోదగ్గ యాక్టివిటీ లేకపోవడంతో నేతలు డీలాపడ్డారు. బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం బీజేపీయేనని ఇతర పార్టీల నేతలు నమ్మారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలనే లక్ష్యంతో ఎంతో మంది సీనియర్ నేతలు, మాజీ ఎంపీలు కాషాయతీర్థం పుచ్చుకున్నారు. కానీ కేసీఆర్ కు చెక్ పెట్టేలా అనుకున్న స్థాయిలో ఎలాంటి కార్యాచరణ చేపట్టలేదు. ఈ విషయంలో బీజేపీ వెనుకబడిందని పార్టీ నేతలు అసంతృప్తిగా ఉన్నారు. బయటకు చెప్పుకోలేని పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. మొన్నటికి మొన్న అసెంబ్లీ సమావేశాల్లో కేసీఆర్ సర్కార్ ను ఇరుకున పెట్టే ఎన్నో ప్రజా సమస్యలు ఉన్నప్పటికీ వాటిని లేవనెత్తడంలో బీజేపీ నేతలు విఫలమయ్యారనే చర్చ జరుగుతోంది. బీజేపీ నేతలకు మాట్లాడేందుకు చాన్స్ ఇవ్వకపోవడం, ఇచ్చినా తక్కువ సమయం కేటాయిస్తున్నారని సదరు నేతలు చెబుతున్నారు. దీంతో కిందిస్థాయి నేతల్లో నిరాశ నెలకొంది. తెలంగాణలో కొన్ని నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయి. అన్ని పార్టీలు వారి వారి గ్రౌండ్ ను స్ట్రాంగ్ చేసుకునే పనిలో పడ్డారు. బీజేపీలో బూత్ స్థాయి ఇన్ చార్జీల నియామకం, విస్తారక్, పాలక్ లను నియమించినా వారితో క్షేత్రస్థాయిలో పనిచేయించుకోవడంలో బీజేపీ వెనుకబడిందని పలువురు పార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పుకున్నా ఎలాంటి ముందడుగు పడకపోవడంతో నేతలు డైలమాలో పడ్డారు. ఇలా అయితే అధికారంలోకి వచ్చేదెలా అనే ప్రశ్నలను లేవనెత్తుతున్నారు. యాక్టివ్ గా ప్రజల్లోకి ఇంకెప్పుడు వెళ్లేదని అంటున్నారు. పార్టీలో పవర్ ఫుల్ నేతలున్నా గ్రౌండ్ లో యాక్టివిటీ అనుకున్న స్థాయిలో జరగకపోవడంతో ప్రజల్లో పార్టీని తీసుకెళ్లేదెలా? అని ప్రశ్నిస్తున్నారు. మరి ఇప్పటికైనా పార్టీ వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుని కేసీఆర్ పై విమర్శనాస్త్రాలను ఎక్కుపెట్టి బీఆర్ఎస్ కు చెక్ పెడుతుందా? లేదా? అనేది చూడాల్సిందే.

## మధుప్రియ పొలిటికల్ ఎంట్రీ...!



హైదరాబాద్, ఆగస్టు 13: 'ఆడపిల్లనమ్మా.. నేను ఆడపిల్లనాని.' అంటూ ఒక చిన్న పిల్ల పాడిన పాట తెలంగాణ రాష్ట్రాన్ని ఊపేసింది, సరిగ్గా 15 ఏళ్ల తర్వాత అదే పిల్ల పాడిన వచ్చిండే.. వచ్చిండే అనే పాట సంచలనగా మారింది. ఈ రెండు పాటల్లో మనం చెప్పుకుంటుంది తెలంగాణ ఫోక్ అండ్ ప్లే బ్యాక్ సింగర్ మధుప్రియ గురించే.. చిన్నపిల్లల నుంచి పండు ముసళ్ళదాక మధుప్రియ అంటే తెలియని వాళ్ళు లేరు. అలాంటి మధుప్రియ ఇప్పుడు మరోసారి వార్తల్లోకి ఎక్కబోతున్నారు. మధుప్రియ పాటకి పెట్టింది పేరు .. మధుప్రియ చిన్న వయసులోనే బెస్ట్ ఫోక్ సింగర్ గా ప్లే బ్యాక్ సింగర్ గా మంచి పేరు సంపాదించుకుంది? ఇదంతా బాగానే ఉంది కానీ మధుప్రియ ఇప్పుడు సడన్ గా వార్తలోకి ఎక్కారు. కొద్ది రోజుల క్రితం ఫోక్ సింగర్ సాయి చందు మరణం తర్వాత మధుప్రియ అసిఫాబాద్ సభలో సాయి చందు ప్లేసులో ప్రత్యక్షమవడంతో మధుప్రియ పైన ఒక్కసారిగా వార్తలు వచ్చాయి. టీఆర్ఎస్ నిర్వహించే ఏ పొలిటికల్ పార్టీ మీటింగ్ కైనా సాయి చందు నేతృత్వం వహించేవాడు. అలాంటిది సాయి చందు చనిపోయిన రెండో రోజే జరిగిన సభలో మధుప్రియ ప్రత్యక్షమవడం ఒకసారిగా సంచలనంగా మారింది. సాయి చందు మరణం తర్వాత తన తోటి సింగర్లతో ఆమె వ్యవహరించిన తీరు, తాజాగా ప్రజా గాయకుడు గద్దర్ మరణం తర్వాత ఆమె చుట్టూ జరిగిన ఒక సంఘటన ఆమెను రాజకీయాల్లోకి వస్తుందన్న చర్చకు దారి తీసింది. ప్రత్యక్ష రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేని మధుప్రియ తెలంగాణ రాజకీయాల్లోకి రావాలంటుకుంటుందన్న గుసగుసలు ప్రారంభమయ్యాయి. ప్రజా యుద్ధ నౌక గద్దర్ మరణం తర్వాత ఆమె ఎర్రటి కండువా భుజం పైన వేసుకుని ఎల్బీ స్టేడియం అంతా కలియ తిరిగారు. ఆమె చుట్టూ కుటుంబ సభ్యులతో పాటుగా చాలామంది యంగ్ ఫోక్ సింగర్స్ ఉన్నారు. అనేకమంది లీడర్లతో మాట్లాడుతూ మధుప్రియ అక్కడికి వచ్చిన గద్దర్ని నివాళులు అర్పించడానికి వచ్చిన అందరితో మాట్లాడుతూ తిరిగారు. ఆమె తిరుగుతున్నంతసేపు ఆమె భుజం పైన ఒక ఎర్రటి కండువా కనిపించింది. ఇక ఎల్బీ స్టేడియం నుంచి ఆల్వాల్ వరకు జరిగిన గద్దర్ అంతిమయాత్రలో సైతం అదే కండువాతో ఆమె కనిపించారు. తన భుజం పైన ఉన్న ఎర్రటి కండువా గురించి అందరూ అడిగిన మధుప్రియ మాత్రం ఏ మాత్రం స్పందించలేదు. మధుప్రియ సొంత ఊరు గోదావరిఖని. ఇది రామగుండం నియోజకవర్గంలో ఉంది. దీంతో రామగుండం నియోజకవర్గం నుంచి ఆమె పొలిటికల్ ఎంట్రీ ప్రారంభం కాబోతున్న చర్చ ప్రారంభమైంది. మున్నూరు కాపు సామాజిక వర్గానికి సంబంధించిన కుటుంబంలో పుట్టిన మధుప్రియ అక్కడి నుంచే తన రాజకీయ అరంగేట్రం చేయడానికి ప్లాన్ వేసుకున్నట్టుగా తెలుస్తోంది. రామగుండం నియోజకవర్గం జనరల్ కాన్స్టెన్సీ కావడంతో ఆమె రాజకీయ భవిష్యత్తు రామగుండం నుంచే ప్రారంభమవుతుందని చర్చ అయితే ప్రారంభమైంది. ఇప్పటికిప్పుడు రాజకీయాలకు రాకపోయినా రానున్న ఐదేళ్ల కాలంలో ఆమె మరింతగా ప్రజల్లోకి చొచ్చుకపోయి రాజకీయాల్లోకి వస్తారన్న చర్చ అయితే స్టార్ట్ అయింది. చూడాలి ఫోక్ సింగర్ గా తెలంగాణలో పేరు సంపాదించిన మధుప్రియ రాజకీయాలకు వస్తారా లేకుంటే ఫోక్ సింగర్ గా, ప్లే బ్యాక్ సింగర్ గాని మిగిలిపోతారు అన్నది చూడాల్సింది. కానీ ఆమె రాజకీయ అరంగేయటంపై ఎవరు అడిగినా చూద్దాంలే అనే సమాధానమే మధుప్రియ నుంచి వస్తున్నట్లుగా తెలుస్తుంది. కాబట్టి మధుప్రియ రాజకీయాల్లోకి వస్తారా.. రారా..? అన్నది కొద్ది రోజుల్లో ఆమె ద్వారానే తెలిసే అవకాశం ఉంది.

రియల్ బూమ్..

# ఈస్ట్ ఆర్ వెస్ట్... వాపా...? బలుపా..?


హైదరాబాద్, ఆగస్టు 13 :ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరుగులు పెడుతోంది. పశ్చిమ, నైరుతీ హైదరాబాద్ నగర శివార్లు ఐటీ సంస్థల ఏర్పాటుతో న్యూయార్క్ వంటి సిటీలను తలపించేలా అభివృద్ధి చెందింది. పదుల సంఖ్యలో నిర్మాణమైన ఫ్లై ఓవర్లతో మాధాపూర్, మైండ్ స్పేస్, కొండాపూర్; గచ్చిబౌలి, మణికొండ, నానక్‌రామ్‌గూడా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, కొల్లూరు, వట్టినాగుల పల్లి, శేరిలింగంపల్లి, నార్సింగి వంటి ప్రాంతాల రూపురేఖలు గత తొమ్మిదేళ్ళలో సమూలంగా మారి పోయాయి.తెలంగాణ విడిపోతే హైదరాబాద్ నగరం నుంచి సగం జనాభా వెళ్ళిపోతుందని, నగర అభివృద్ధి కుంటుపడుతుందని మరీ ముఖ్యంగా రియల్ ఎస్టేట్ ఒక్కసారిగా కుదేలైపోతుందని చాలా మంది రాష్ట్ర విభజన జరిగే దాకా చెబుతూ వచ్చారు. అయితే దానికి భిన్నంగా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరుగులు పెడుతోంది. పశ్చిమ, నైరుతీ హైదరాబాద్ నగర శివార్లు ఐటీ సంస్థల ఏర్పాటుతో న్యూయార్క్ వంటి సిటీలను తలపించేలా అభివృద్ధి చెందింది. పదుల సంఖ్యలో నిర్మాణమైన ఫ్లై ఓవర్లతో మాధాపూర్, మైండ్ స్పేస్, కొండాపూర్; గచ్చిబౌలి, మణికొండ, నానక్‌రామ్‌గూడా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, కొల్లూరు, వట్టినాగుల పల్లి, శేరిలింగంపల్లి, నార్సింగి వంటి ప్రాంతాల రూపురేఖలు గత తొమ్మిదేళ్ళలో సమూలంగా మారిపోయాయి. వాహనాల సంఖ్య లక్షల్లో పెరుగుతండడంతో ఒకప్పుడు విశాలంగా కనిపించిన ఔటర్ రింగు రోడ్డు ఇపుడు ఇరుకుగా మారుతోంది. ముందుగా మాధాపూర్ హైటెక్ సిటీ.. ఆ తర్వాత మెల్లిగా మైండ్ స్పేస్ మీదుగా నానక్‌రామ్‌గూడ దిశగా ఐటీ సంస్థలు విస్తరించాయి. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచి ప్రతీ సంస్థకు హైదరాబాద్ సిటీలో ఓ బ్రాంచీ వుందంటే అతిశయోక్తి కాదు. ఇంకా వెల్లువెత్తుతున్న ఐటి సంస్థ పెట్టుబడుల కారణంగా పశ్చిమ, నైరుతి హైదరాబాద్ శివార్లలో భూముల లభ్యత తగ్గిపోతోంది. దాంతో ఔటర్ రింగు రోడ్డుకు అవతల కూడా ఐటి సంస్థలకు భూములను కేటాయించడం మొదలైంది. కోకాపేట పరిధిలో ప్రస్తుతం నిర్మాణమవుతున్న నియోపోలిస్ మరో గేమ్ చేంజర్ కాబోతోంది. నియోపోలిస్ పూర్తయితే ఆ దిశగా శంకర్ పల్లి వరకు నగరం శరవేగంగా విస్తరించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ క్రమంలోనే హెచ్ఎండీఏ రోడ్ల విస్తరణ ప్రణాళికను అమలు చేస్తోంది. ఈక్రమంలో తాజాగా కోకాపేట, బుద్వేల్ ప్రాంతాల్లో ప్రభుత్వం భూములను వేలం వేసింది. ఈ రెండు వేలం పాటల్లో పలు నిర్మాణ రంగ సంస్థలు పోటీకి దిగి భూములను వందల కోట్లల్లో కొనుగోలు చేశాయి. అప్‌సెట్ ప్రైస్‌ని దాటేసి భూములు వందల కోట్లలో అమ్ముడయ్యాయి. కోకాపేటలో అయితే ఎకరం కనీసం ధర 25 కోట్ల రూపాయలుగా హెచ్ఎండీఏ నిర్ణయించగా.. ఏకంగా 100 కోట్ల 75 లక్షలకు ఒక ఎకరం చొప్పున



వేలంలో అమ్ముడయ్యాయి.ఒకవైపు ఐటీ సంస్థలు పోటీ పడుతూ వుండడం, ఆ సంస్థల్లో పెరిగిపోతున్న ఉద్యోగులకు వసతి సౌకర్యాల కల్పన కోసం రియల్ ఎస్టేట్ సంస్థలు పెద్ద ఎత్తున స్కైస్క్రాపర్ల వంటి బహుళ అంతస్తుల అపార్ట్ మెంట్స్ నిర్మిస్తూ వుండడంతో హైదరాబాద్ నగర నైరుతి, పశ్చిమ దిశగా శరవేగంగా విస్తరిస్తోంది. దానికి అనుగుణం గానే భూముల రేట్లు గణనీయంగా పెరిగిపోతున్నాయి. దీనికి హైదరాబాద్ సిటీ ఐటీ సంస్థలను, రియల్ ఎస్టేట్ డెవలపర్లను ఆకట్టుకుంటూనే ఉంది. హైదరాబాద్ సిటీలో భూములు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి అనడానికి కోకాపేట్, బుద్వేల్ ప్రాంతాల్లో వేలం పాటలే నిదర్శనం. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఒక్క కోకాపేట ప్రాంతంలో 45 ఎకరాల భూమిని వేలం వేయడం ద్వారా సుమారు 3,300 కోట్ల రూపాయలను ఆర్జించింది. దీనికి కారణం కోకాపేట పరిసరాల్లో చాలా పెద్ద ఐటి కంపెనీలు తమ ప్రాంగణాలను ఏర్పాటు చేసుకోవడమేనని విశ్లేషకులు అంటున్నారు. ఎంఎస్ఎన్ ఫార్మాకెమ్ ప్రైవేట్ లిమిటెడ్, నవత్రీస్ ఇన్వెస్ట్‌మెంట్స్, రాజపుష్ప ప్రాపర్టీస్, బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్, డి బ్లూయోక్ అండ్ పీ మంగత్రామ్, ప్రాపర్టీస్ ఎల్ఎల్పీ, హ్యాపీ హైట్స్ నియోపోలిస్ వంటి సంస్థలు తమ కంపెనీల అభివృద్ధి కోసం హైదరాబాద్ భూములను వందల కోట్లకు కొనుగోలు చేశాయి. మరోవైపు సివిక్ అథారిటీ కోకాపేట్‌లోని నియోపోలిస్‌లో ఓపెన్ ప్లాట్లకు కూడా ఈ-వేలం నిర్వహించింది. ఈ వేలం ద్వారా హెచ్ఎండీఏకు 1,586.50 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ఆగస్టు 10వ తేదీన నైరుతి హైదరాబాద్ ప్రాంతంలోని బుద్వేల్‌లో భూములను హెచ్ఎండీఏ వేలం వేయగా అనూహ్య స్పందన వచ్చింది. అయితే కోకాపేట లాగా ఎకరం వంద కోట్ల కాకపోయినా మొత్తం వంద ఎకరాలను వేలం వేస్తే ఏకంగా 3,625 కోట్ల రూపాయల ఆదాయం హెచ్ఎండీఏకు సమకూరింది. అంటే భూములను అమ్ముకోవడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం కోకాపేట, బుద్వేల్ కలిపి ఏకంగా ఏడు వేల కోట్ల రూపాయలను కేవలం పది రోజుల వ్యవధిలో సమకూర్చుకుందన్నమాట. కోకాపేట స్థాయిలో బుద్వేల్ వేలం సాగకపోయినప్పటికీ ఆదాయం మాత్రం బాగానే సమకూరింది. ముందుగా ఆశించిన దానికంటే డబుల్ ఆదాయం రావడంతో హైదరాబాద్ భూములకున్న డిమాండ్ ఏమిటో అర్థమైపోయింది. నగర శివార్లలోని రాజేంద్ర నగర్ సమీపంలో వున్న బుద్వేల్ కొండ మీద వంద ఎకరాల భూములను రెండు సెషన్లలో వేలం వేశారు. వంద ఎకరాల భూమిని మొత్తం 14 ప్లాట్లుగా విభజించి వేలం నిర్వహించారు. మార్నింగ్ సెషన్‌లో మొత్తం 7 ప్లాట్లకు ఈ-వేలం నిర్వహించగా 2 వేల 57 కోట్లకు అవి అమ్ముడయ్యాయి. మధ్యాహ్నం సెషన్‌లో మరో ఏడు ప్లాట్లు వేలం వేశారు. వాటికి 1,568 కోట్లు వచ్చాయి. వీటిలో 15 నెంబర్ ప్లాటు అత్యధికంగా ఎకరం 41.75 కోట్లు పలికింది. 15వ ప్లాటులో మొత్తం 7.16 ఎకరాల భూమి వుంది. 298.93 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. రియల్ ఎస్టేట్ పరంగా బుద్వేల్ అత్యంత కీలకం కావడం వల్లనే సంస్థలు పోటీ పడి మరీ బిడ్లు వేసినట్లు అర్థమవుతోంది. ఈ ప్రాంతానికి సమీపం నుంచి త్వరలో రాయదుర్గం-శంషాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైలు మార్గం నిర్మాణం కాబోతోంది. స్ట్రాటెజికల్లీ ఈ ప్రాంతం కీలకమని భావించడం వల్లనే భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఈ ప్రాంతంలో విల్లాలు, హై లెవెల్ అపార్ట్‌మెంట్ల నిర్మాణం జరిగితే పక్కనే వున్న హిమాయత్ సాగర్ వ్యూ సూపర్‌గా వుంటుందని అంటున్నారు.ఓవైపు కోకాపేట, మరోవైపు బుద్వేల్ భూములు వందల కోట్ల రూపాయలకు అమ్ముడవడంతో హైదరాబాద్ సిటీలోని రియల్ ఎస్టేట్ సంస్థలు దానికి సొమ్ము చేసుకునేందుకు అప్పుడే రంగంలోకి దిగాయి. రియల్ ఎస్టేట్ సంస్థలు తమ వెంచర్లను అమ్ముకోవడానికి ఈ వేలం పాటకు సంబంధించిన న్యూస్ క్లిప్పింగులను విస్తృతంగా వాడుకోవడం మొదలైంది. ఈ ట్రెండు కోకాపేట వేలం నాడే మొదలైనా.. తాజాగా బుద్వేల్ భూముల వేలం తర్వాత మరింత ఊపందుకుంది. నైరుతి, పశ్చిమ హైదరాబాద్ శివార్లలో నగర విస్తీర్ణం చేవెళ్ళ, శంకర్‌పల్లి, సంగారెడ్డి మీదుగా సదాశివపేట దాకా పెరిగే సంకేతాలు కనిపిస్తున్నాయి. దానికి తోడు ఇటీవల జరిగిన తెలంగాణ కేబినెట్ భేటీలో మెట్రో రైలును ఏకంగా 415 కిలోమీటర్ల మేర విస్తరించాలని నిర్ణయించారు. దానికి అనుగుణంగా ప్రణాళికల రూపకల్పన జరుగుతోంది. ముందుగా ఎయిర్‌పోర్టు మెట్రో నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని భావిస్తున్నారు. ప్రస్తుత మెట్రోని నిర్మించిన ఎల్ అండ్ టీకే ఎయిర్‌పోర్టు మెట్రో నిర్మాణ బాధ్యతలను అప్పగిస్తారని తెలుస్తుంది. సెప్టెంబర్ నెలలో నిర్మాణ పనులకు శ్రీకారం చుడతారని అంటున్నారు. సిటీ నుంచి నలుమూలలా ఔటర్ రింగు రోడ్డు దాకా మెట్రో రైలు వేయాలని తలపెట్టిన నేపథ్యంలో వచ్చే నాలుగైదు సంవత్సరాలలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్‌కు రెక్కలు రావడం ఖాయంగా వుంది. దానికితోడు రియల్ ఎస్టేట్ సంస్థల జిమ్మిక్కులు తోడైతే భూముల ధరలతోపాటు ప్లాట్లు, ఫ్లాట్లతోపాటు కమర్షియల్ స్పేసెస్ ధరలు ఆకాశాన్నంటడం తప్పనిసరిగా కనిపిస్తోంది.

# కాంగ్రెస్ లో గెలుపు ధీమా..!

హైదరాబాద్, ఆగస్టు 13:రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. ప్రధాన పార్టీలు వ్యూహాలు, ప్రతివ్యూహాలతో బిజీ అవుతున్నాయి. ఇదే సమయంలో గతంలో జరిగిన తప్పులను సమీక్షించుకుంటున్నాయి. ఈ విషయానికొస్తే... కాంగ్రెస్ పార్టీ ఓ అసెంబ్లీ సీటు విషయంలో సీరియస్ గా ఆలోచిస్తోంది. త్వరలోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల యుద్ధం మొదలుకాబోతుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు... వ్యూహాలు, ప్రతివ్యూహాలను సిద్ధం చేస్తున్నాయి. పోటీలో నిలిచి గెలిచే వారి జాబితాను కూడా రెడీ చేసుకునే పనిలో పడ్డాయి. కీలకమైన స్థానాల విషయంపై కూడా మేథోమథనం చేస్తున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే... ఇప్పటికే ఎన్నికల మూడ్ లోకి వెళ్లిన పార్టీలన్నీ ప్రత్యర్థిని ఢీకొట్టే దిశగా అడుగులు వేస్తున్నాయి. అయితే గత ఎన్నికల్లో తీసుకున్న నిర్ణయాల కారణంగా... ప్రధాన పార్టీలు చేజేతులా సీట్లను కోల్పోయాయి. ఈ విషయానికొస్తే రంగారెడ్డి జిల్లాలోని ఓ అసెంబ్లీ సీటు విషయంలో మాత్రం కాంగ్రెస్ ఏకంగా రెండుసార్లు బోల్తాపడిపోయింది. ఫలితంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం...ఆ సీటులో పక్కాగా హస్తం జెండాను ఎగరవేయాలని గట్టిగా భావిస్తోంది. మరోవైపు అధికార పార్టీ కూడా... మరోసారి గెలవాలని భావిస్తుండగా... కమలం పార్టీ కూడా బలమైన అభ్యర్థిని దింపాలని చూస్తోంది. దీంతో అక్కడి రాజకీయం రసవత్తరంగా మారింది.ఇబ్రహీంపట్నం..... ఇది ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గం.



భువనగిరి పార్లమెంట్ సీటు పరిధిలో ఉంటుంది. గత చరిత్ర చూస్తే కాంగ్రెస్ పార్టీకి ఈ సీటు కంచుకోటగా ఉండేది. ఆ తర్వాత కామ్రేడ్లకు అడ్డాగా మారింది. పొత్తులు, రాజకీయ పరిస్థితులతో ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ పాగా వేసింది. ఓ రకంగా చెప్పాలంటే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం... తెలుగుదేశం పార్టీ అడ్డాగా మారింది. ఇక రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా ఇక్కడ టీడీపీ జెండానే ఎగిరింది. అయితే టీడీపీ నుంచి గెలిచిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి... బీఆర్ఎస్ గూటికి చేరారు. 2018 ఎన్నికల్లో గులాబీ పార్టీ నుంచి బరిలో ఉండి... మరోసారి గెలిచి ఇదే సీటు నుంచి హ్యాట్రిక్ విజయం అందుకున్నారు. నిజానికి ఈ సీటును 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకునే అవకాశం ఉన్నప్పటికీ.. చేజార్చుకుంది. అభ్యర్థి ఎంపిక విషయంపై స్పష్టమైన విధానం లేకపోవటమే ఇందుకు కారణమైంది.రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున క్యామ మల్లేశ్ బరిలో నిలిచారు. టీడీపీ తరపున మంచిరెడ్డి కిషన్ రెడ్డి , బీఆర్ఎస్ నుంచి చంద్రశేఖర్ రెడ్డి పోటీలో ఉన్నారు. అయితే నిజానికి టికెట్ కోసం కాంగ్రెస్ నేత మల్ రెడ్డి రంగారెడ్డి గట్టిగా పోటీ పడ్డారు. కానీ నియోజకవర్గంలో బీసీల ఓట్లు ఎక్కువగా ఉండటంతో... బీసీ సామాజికవర్గానికి చెందిన క్యామ మల్లేశ్ కు టికెట్ దక్కింది. అయితే ఈయనకు మల్ రెడ్డి రంగారెడ్డి వర్గం మద్దతుగా నిలవలేదు. టికెట్ దక్కకపోవటంతో మల్ రెడ్డి కూడా ఈ ఎన్నికలను పెద్దగా పట్టించుకోలేదు. పైగా తన సోదరుడు మల్ రెడ్డి రాంరెడ్డిని స్వతంత్ర అభ్యర్థిగా నిలిపారు. దీంతో కాంగ్రెస్ ఇంటిపోరు రచ్చకెక్కినట్లు అయింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్న క్యామ మల్లేశ్ కు 36,865 ఓట్లు దక్కగా... స్వతంత్ర అభ్యర్థిగా ఉన్న మల్ రెడ్డి రంగారెడ్డికి 37341 ఓట్లు రాగా... సెకండ్ ప్లేస్ లో నిలిచారు. టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న మంచిరెడ్డికి... 48,397 ఓట్లు రావటంతో... పది వేలకుపైగా ఓట్ల తేడాతో విజయం సాధించారు. నిజానికి కాంగ్రెస్ పార్టీలోని నేతలు... ఒకే తాటిపైకి వచ్చి పని చేస్తే.... ఫలితం మరోలా ఉండేదని ఇప్పటికి చాలా మంది అభిప్రాయ పడుతుంటారు. 2014 ఎన్నికల్లో చేజేతులా సీటును వదులుకోగా... ఇక 2018 ఎన్నికల్లో మరో పరిణామం చోటు చేసుకుంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ పొత్తు పెట్టుకోవటంతో ఇబ్రహీంపట్నం సీటును టీడీపీ తీసుకుంది. ఈ సీటుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న మల్ రెడ్డి రంగారెడ్డి... ఆగ్రహానికి లోనయ్యారు.పార్టీ అధినాయకత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా.... బీఎస్పీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి మంచిరెడ్డి కిషన్ రెడ్డి పోటీ చేయగా... కాంగ్రెస్, టీడీపీ కూటమి అభ్యర్థిగా సామ రంగారెడ్డి రేసులో నిలిచారు. అయితే మంచిరెడ్డికి 72,581 ఓట్లు రాగా... బీఎస్పీ నుంచి బరిలో ఉన్న మల్ రెడ్డి గట్టి పోటీనిచ్చారు. 72,205 ఓట్లు సాధించగా... కేవలం 376 ఓట్ల తేడాతో ఓడిపోయారు. కూటమి అభ్యర్థిగా ఉన్న సామ రంగారెడ్డికి 18వేల ఓట్లు వచ్చాయి. నిజానికి మల్ రెడ్డి... కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేస్తే... ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిచే అవకాశం ఉండేది. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ 2014, 2018 ఎన్నికల్లో సెల్ఫ్ గోల్ వేసుకున్నట్లు అయింది.గడిచిన రెండు ఎన్నికల్లో స్వయం తప్పిదాలతో గెలిచే సీటును వదులుకున్న కాంగ్రెస్... ఈసారి మాత్రం పక్కాగా అడుగులు వేస్తోంది. మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గంలో గట్టిగా తిరుగుతున్నారు. ఈసారి విజయం తనదేనన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. దాదాపు కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనే పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. అయితే ఈసారి బీజేపీ నుంచి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ బరిలో ఉండే ఛాన్స్ ఉంది. ఇక్కడ బీసీల ఓట్లు ఎక్కువగా ఉండటంతో.... ఆయనకు కలిసొచ్చే అంశంగా ఉంది. ఇదే జరిగితే.... త్రిముఖ పోటీ తప్పేలా లేదు.

## జాతీయ జండాకు అవమానం

**రౌడీ షీటర్ మృతదేహానికి జాతీయ జండా చుట్టి నివాళులు అర్పించిన బస్తి వాసులు.**

హైదరాబాద్: పాతబస్తీ, చాంద్రాయణగుట్టకు చెందిన ఓ రౌడీ షీటర్ సయిూద్ బావజీర్ ని బండ్ల గూడలోని రాయల్ సి హ్పటల్ దగ్గర గురువారం రాత్రి 12గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి శవ పరిక్షకు పంపారు. బస్తీవాసులు, అక్కడి ప్రజలు నివాళులు అర్పించుటకొరకు ఒక అద్దాల డబ్బాలో మృతదేహానికి జాతీయ జండాను చుట్టి పెట్టారు. ఇది పలు విమర్శలకు దారి తీసింది. జాతీయ జండాను ఇలా ఎవరు పడితే వారు మృతదేహాలకు వాడకూడదు. పతాకాన్ని ఇలా అవమానపరుచడం చట్టరీత్య నేరం. జాతీయ పతాకం గౌరవానికి అవమానాల నిరోధక చట్టం, 1971 ప్రకారం, జెండాను "రాష్ట్ర అంత్యక్రియలు లేదా సాయుధ బలగాలు లేదా ఇతర పారా-మిలటరీ దళాల అంత్యక్రియల్లో తప్ప మరే రూపంలోనైనా డ్రేపరీగా" ఉపయోగించరాదు.

## ఒగ్గు కథలతో నృత్యం చేస్తూ బీటెక్ విద్యార్థులు

నల్లగొండ, ఆగస్టు 13 :పాతికేళ్లు కూడా నిండని నవ యువకులు. చదివింది బీటెక్ అయినా.. తమ సంస్కృతి, సంప్రదాయాలపై ఆసక్తి చూపుతున్నారు. యువత ఆలోచనలకు భిన్నంగా ఒగ్గు కథకుల వృత్తిలో సంస్కృతి సారథులుగా కొనసాగుతున్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం తాళ్లవెల్లంలలకు చెందిన మాలిగ ప్రవీణ్, నర్రి భూపతిలు.. అందరు విద్యార్థులకు భిన్నంగా ఆలోచించారు. గ్రామీణ నేపథ్యం కలిగిన వీరు.. చిన్నప్పటి నుంచి గ్రామీణ జానపదాలు, ఒగ్గు కథలు, వింటూ పెరిగారు. గ్రామీణ వాతావరణం, కుటుంబ ఆర్థిక పరిస్థితులు వారిని కళాకారులుగా తీర్చిదిద్దాయి. అందరి మాదిరిగానే ప్రవీణ్ కూడా 2020లో బీటెక్ పూర్తి చేయగా, భూపతి ఈ ఏడాది బీటెక్ పూర్తి చేశాడు. ఈ యువకులు చిన్నప్పటి నుంచే తమ కుటుంబ సభ్యుల ఒగ్గు కథల బృందం వెంట ఒగ్గు కథలు చెప్పే కార్యక్రమాలకు వెళ్లి తాళాలు, డోలు వాయించడం నేర్చుకున్నారు. సెలవుదినాల్లో కూడా వారి వెంట కార్యక్రమాలకు వెళ్లారు. అప్పటి నుంచి ఒగ్గు కళారంగం పట్ల వీరికి మరింత ఆసక్తి పెరిగింది. బీటెక్ పూర్తిచేసి కొన్ని చోట్ల ప్రైవేట్ ఉద్యోగాలు చేసినా.. ఆర్థికంగా సంతృప్తి కలగలేదు.ఇష్టమైన కళా రంగంతో పాటు ఆశించిన స్థాయిలో ఆదాయం వస్తుండడంతో వీరు ఈ వృత్తివైపు మొగ్గు చూపారు. చిన్నప్పటి నుంచి ఆసక్తి ఉన్న కళారంగంలోనే ఒగ్గు కథ కళాకారులుగా కొనసాగుతున్నారు. ఒగ్గు కథలు చెబుతూ నృత్యం చేస్తూ.. వీరు ఇస్తున్న ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఈ యువకులు తమ కాళ్ళ మీద తాను నిలబడుతూ మరికొందరికి ఉపాధి కల్పిస్తున్నారు.

## దరఖాస్తులు సరే...

# మైండ్ గేమ్‌తో గులాబీ దళం...

హైదరాబాద్, ఆగస్టు 13 : ప్రభుత్వం వద్ద మీ దరఖాస్తు ఉంది. ఎప్పటికైనా పరిష్కారం అవుతుందనే నమ్మకం ఉంది. ఆ దరఖాస్తు క్లియర్ అయితే లక్షల సాయం వస్తుంది. అంత కంటే ఇంకేం కావాలి ? ప్రభుత్వానికి మళ్లీ ఓటేయడానికి. ఇంత కంటే ఓటర్ ను ఎమోషనల్ చేసే ఆయుధం ఏమి ఉంటుంది ? వారి దగ్గర నుంచి తీసుకునే ఒక్క దరఖాస్తే ఓట్ల వర్షం కురిపిస్తుంది. ఇప్పుడు తెలంగాణ సీఎం కేసీఆర్ అదే ఎమోషనల్ రాజకీయం చేస్తున్నారు. ఎంతగా అంటే.. కనీసం ముప్ఫై శాతం కుటుంబాల నుంచి ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు తీసుకుంటున్నారు. మళ్లీ ఈ ప్రభుత్వం వస్తేనే అందరికీ సాయం అందుతుందన్న అభిప్రాయం కల్పిస్తున్నారు. ఆ సాయం ఆషామాషీగా వందల్లో..వేలల్లో కాదు.. లక్షల్లో ఉంటుందని ఆశ కల్పిస్తున్నారు. రాజకీయం ఎలా చేయాలో కేసీఆర్‌కు బాగా తెలుసు. ఓటర్లను ఎలా ట్యూన్ చేయాలో ఆయనకు ఇంకా బాగా తెలుసని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తూ ఉంటాయి. కేసీఆర్ ఇప్పుడు స్కీములతో రాజకీయ విన్యాసాలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపునకు పథకాలనే ఆధారంగా చేసుకుం టున్నారు. అయితే అవి అమలు చేస్తున్న పథకాలు కాదు.. అమలు చేయబోయే పథకాలు. వరుసగా పథకాన్ని ప్రకటించడం.. దరఖాస్తు లు తీసుకోవడం కామన్‌గా మారిపోయింది. అన్నీ లక్షలు ఇచ్చే పథకాలే. అవి కూడా ఉచితంగా .అందుకే లక్షల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. అన్నింటినీ కాదనకుండా తీసుకుంటోంది ప్రభుత్వం. స్థలం ఉండి ఇళ్లు లేని పేదలకు రూ. మూడు లక్షలు ఇచ్చే గృహలక్ష్మి పథకాన్ని గత ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. ఈ ఎన్నికలకు ముందు దరఖాస్తులు తీసుకున్నారు. ఏకంగా పదిహేడు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకూ దళిత బంధు, మైనార్టీ బంధు, బీసీ బంధు సహా అనేక పథకాల అప్లికేషన్లు తీసుకున్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల అప్లికేషన్ల గురించి చెప్పాల్సిన పని లేదు. అంటే ప్రతి కుటుంబాల్లో మూడు కుటుంబాలు ప్రభుత్వం వద్ద పథకం కోసం దరఖాస్తు చేసుకుని.. కేసీఆర్ సర్కార్ ఇచ్చే నిధుల కోసం ఎదురు చూస్తున్నాయి. కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు పూర్తిగా ఉచితమే. దళిత బంధు కింద ఒక్కో కుటుంబానికి రూ. పది లక్షలు ఇస్తారు. అది పూర్తిగా ఉచితం. ఒక్క రూపాయి కూడా లబ్దిదారు వెనక్కి కట్టాల్సిన పని లేదు. అలాగే బీసీ బంధు, మైనార్టీ బంధు కూడా. ఒక్కో కుటుంబానికి లక్ష ఇస్తారు. అది కూడా అప్పు కాదు. గృహలక్ష్మి కింద రూ. మూడు లక్షలు ఇస్తారు. అంతా ఉచితమే. ఇలాంటి పథకాలకు దరఖాస్తు చేసుకున్న ఎవరికైనా ఆశ మిణుకు మిణుకు ఉంటుంది. ఆ డబ్బులు వస్తే.. అనే ఊహే వారిని గాల్లో విహరింప చేస్తుంది. కానీ అందరికీ ఎన్నికల్లోపు ఇవ్వడం సాధ్యం కాదు. ప్రతి నెలా కొంత మందికి ఇస్తామని ఆర్థిక మంత్రి హరీష్ రావు చెబుతున్నారు. ఇప్పటికే పథకాలు పంపిణీ ప్రారంభించారు. నియోజకవర్గానికి వంద నుంచి వెయ్యి మంది వరకూ ఎంపిక చేసి ఇస్తున్నారు. ప్రతీ నెలా ఇస్తారు..ఎన్నికలు మరో మూడు నెలల్లో ఉన్నాయి. అంటే.. ఇంకా 90 శాతానికి పైగా మిగిలిపోతారు. మీకేం భయం వద్ద మన సర్కార్ కు ఓటేయండి.. ప్రభుత్వం మూ?డో సారి అధికారంలోకి రాగానే ఇచ్చేస్తామంటారు. అప్లికేషన్ ప్రభుత్వం వద్ద పెట్టుకున్న ప్రతి ఒక్కరూ ఓటేయాల్సిందే. ఇదే కేసీఆర్ మాస్టర్ ప్లాన్.పథకాల లబ్దిదారులు ఎంతో ఆశగా ఉంటారు. కొంత మందికి ఇచ్చి తమకు ఇవ్వలేదని.. ఎన్నికల



తర్వాత ఇస్తారన్న నమ్మకం లేకపోతే.. వారు రివర్స్ అవుతారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేస్తారు. హైదరాబాద్‌లో భారీ వరదలు వచ్చినప్పుడుప్రతి ఇంటికి పది వేలు ఇస్తామన్నారు. ఇవ్వకుండానే గ్రేటర్ ఎన్నికలు పెట్టారు. ఎన్నికలు అవగానే ఇస్తామన్నారు. కానీ.. ప్రజలు నమ్మలేదు. భారీగా వరదలు వచ్చిన చోట బీఆర్ఎస్ అభ్యర్థులు ఓడిపోయారు. ఇలాంటి అపనమ్మకం రిపీటైతే.. పూర్తిగా అంచనాలు తలకిందులు అవుతాయి.

## బోడుప్పల్ లో మంత్రి మల్లారెడ్డి కి ఘనస్వాగతం: తాల్క శత్రజ్ఞ



హైదరాబాద్ 13 ఆగస్టు ప్రజాపాలన: మంత్రి మల్లారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన ప్రారంభోత్సవం చేశారు. ఆదివారం నాడు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెస్సార్ యువసేన ఆధ్వర్యంలో తాల్క శత్రజ్ఞ ఘనస్వాగతం పలికారు. యువసేన సభ్యులు అధికంగా పాల్గొన్నారు.

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమ నిర్వహణకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం







మధిర ఆగస్టు 13 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో శ్రీ కొత్తపల్లి గురు ప్రసాద్ రావు పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన వారికి ఆర్కే ఫౌండేషన్ అభినందనలు తెలిపారు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ ఖమ్మం డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సీనియర్ లీడర్..శ్రీ కొత్తపల్లి గురు ప్రసాద్ రావు పుట్టినరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ లోని మతిస్థిమితం కోల్పోయిన వారికి అనాధలకు అనాధ ఆశ్రమ నిర్వాహణ తదితర అవసరార్థం పదివేల రూపాయలను మరియు కేకు కత్తిరించి పండ్లు అందజేసి అన్నదానం నిర్వహించారు అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్కే ఫౌండేషన్ వారికి అభినందనలు పేదలకు అన్నదానం చేయటం అన్నం పరబ్రహ్మ స్వరూపిణి ఇలాంటి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనలు తెలిపారు ఈ.కార్యక్రమానికి జానకిపురం సర్పంచ్ చిలకా.వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ బాబ్లా,ఇల్లూరు సర్పంచ్ కోట రామారావు,బొబ్బిళ్ళ పాటి రమేష్ ,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ప్రదీప్, చెరుకుపల్లి మురళి, దారెల్లి వెంకన్న, పట్టా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే సర్టిఫికెట్లు



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : తాండూర్ పట్టణంలో బ్లాక్ బెల్ట్ సాధించిన వారికి కౌన్సిలర్ ఎజాజ్ తెలంగాణ, తాక్వాండో రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ బెంగళూరులో పోటీలలో బ్లాక్ బెల్ట్ సాధించిన వారికి కరాటే సర్టిఫికెట్లు అందించారు. ఆదివారం తాండూరులో వారికి బ్లాక్ బెల్టులుఅందించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆత్మ రక్షణ కొరకు క్రీడా ఎంతో సహాయ పడుతుందని వారు తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలి నడక దారిలో భక్తుల్లో వణుకు



తిరుపతి, ఆగస్టు 13 :తిరుమల శ్రీనివాసుడి దర్శనానికి కాలి మార్గంలో వెళ్లాలంటే భక్తులు భయపడిపోతున్నారు. దేవుడి దర్శనం సంగతి తర్వాత ముందు ఆ దారిలో వెళ్తే ఎటు నుంచి ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని కంగారు పడుతున్నారు. తరచూ చిరుతలు, ఎలుగుబంట్లు, పాముల సంచారం సాధారణమైపోతోంది. ఇప్పటి వరకు నడక మార్గంలో క్రూర మృగాలు తిరుగుతూ ఉండేవి కానీ ఎవరిపై దాడి చేసిన ఘటన చాలా అరుదుగా ఉండేవి. ఎవరి దారిలో వారు వెళ్లిపోయే వారు కానీ ఈ మధ్య కాలంలో చిరుత దాడులు ఎక్కువైపోయాయి. ఈ ఏడాదిలోనే ఇది రెండో దాడి. దీంతో భక్తులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. తిరుమల శ్రీనివాసుడు అంటేనే కోట్ల మంది ప్రజలకు ఆరాధ్య దైవం. అలాంటి దేవుని వద్దకు వెళ్లే మార్గంలో కూడా భక్తులు సెంటిమెంట్ పాటిస్తుంటారు. కాలినడకన వెళ్లి మొక్కు తీర్చుకోవాలని అనుకుంటారు. అలా వెళ్లాలనుకున్న వారిలో భయాందోళన మొదలయ్యాయి. వరుసగా చిరుత దాడి చేసిన ఘటనలు వెలుగు చూస్తుండటంతో కంగారు పెట్టిస్తోంది. దాడి జరిగినప్పుడల్లా భద్రతా చర్యలు తీసుకుంటున్నామని టీటీడీ ప్రకటనలు ఇస్తోంది. మొన్న జూన్‌లో జరిగినప్పుడు కూడా అదే చెప్పారు. బాలుడు ప్రాణాలతో బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ దాడితో అలర్ట్ అయిన టీటీడీ కొన్ని భద్రతా చర్యలు తీసుకుంది. నడక మార్గంలో వచ్చే వారి కోసం ప్రత్యేక జాగ్రత్తలు పాటించింది. ఎవరినీ ఒంటరిగా వెళ్లనీయకుండా గుంపులుగుంపులుగా పంపించింది. రాత్రి పూట ప్రయాణాలను పూర్తిగా నిషేధించింది. దాడి చేసిన చిరుతలను కూడా బంధించింది. దట్టమైనఅటవీ ప్రాంతంలో విడిచి పెట్టింది. కొన్ని రోజులు ఈ చర్యలు కఠినంగా అమలు చేసిన టీటీడీ తర్వాత లైట్ తీసుకున్నట్టు కనిపిస్తోంది. దీనిపై భక్తులు కూడా తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నా కనీస జాగ్రత్తలు తీసుకోవడంలో టీటీడీ విఫలమైందని అంటున్నారు. పాపను చిరుత లాక్కెళ్లి చంపేయడంతో మరోసారి కాలిమార్గంలో భద్రతపై నీలినీడలు కమ్ముకున్నాయి. దీంతో అప్రమత్తమైన టీటీడీ పాత రూల్స్‌ను కఠినం చేస్తోంది. ఎవరినీ ఈ మార్గంలో ఒంటరిగా పంపించడం లేదు. గుంపులు గుంపులుగా విడిచిపెడుతోంది.తిరుమల నడక మార్గంలో ఈ ఏడాదిలోనే రెండు విషాధాలు చోటు చేసుకోవడం కాస్త కలవర పెట్టే అంశమే అంటున్న భక్తులు. జూన్‌లో జరిగిన చిరుత దాడిలో బాలుడు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. తీవ్ర గాయాలపాలైన ఆ బాలుడికి మెరుగైన వైద్యం అందించింది టీటీడీ. పూర్తిగా కోలుకుతున్న తర్వాత తల్లిదండ్రులకు అప్పగించింది. లక్షిత విషయంలో మాత్రం ఘోరం జరిగిపోయింది. దాడి జరిగింది రాత్రి పూట కావడంతో భక్తులు, అధికారులు త్వరగా స్పందించలేకపోయారు. రాత్రంతా గాలించినా చిన్నారిని కాపాడుకోలేకపోయారు. ఉదయం వరకు అసలు పాపను చిరుత ఎటు తీసుకెళ్లిందో కూడా తెలుసుకోలేకపోయారు. ఉదయం కొండకు వస్తున్న భక్తులు గుర్తించి చెప్పే వరకు ఆచూకి కనుగోలేకపోయారు. ఇదే తీవ్ర విషాదాన్ని నింపుతోంది.

# పంద్రాగస్టుకు సిక్కోలు చేనేత కార్మికులు

విజయవాడ, ఆగస్టు 13 : స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఆగస్టు 15 వేడుకల్లో సామాన్యులను భాగస్వాములను చేయాలని కేంద్రం భావించింది. అందుకే దేశవ్యాప్తంగా సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు, నర్సులు, రైతులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, భవన నిర్మాణ కార్మికులను ఆహ్వానిస్తోంది. ఇలా వివిధ వర్గాలకు చెందిన వ్యక్తులను దేశవ్యాప్తంగా ఎంపిక చేసి వారికి ఆహ్వానాలు పంపింది. వీరితోపాటు పీఎం కిసాన్ లబ్ధిదారులు 1800 మందిని స్వాతంత్ర్య వేడుకలకు ఆహ్వానించింది. వైబ్రెంట్ విలేజెస్‌లో భాగంగా ఆయా గ్రామాల రైతులు, మత్స్యకారులు, నేతన్నలు, సర్పంచ్‌లు, టీచర్స్, నర్సులను పిలిచారు. పార్లమెంట్ భవనం సెంట్రల్ విస్తా నిర్మించిన కార్మికులు, సరిహద్దు రహదారుల నిర్మాణ సంస్థ, అమృత్ సరోవర్ ప్రాజెక్టులు, హర్‌ఘర్ జల్ యోజన ప్రాజెక్టులకు సేవలు అందించిన సిబ్బందిని ఫ్యామిలీతో కలిసి రావాలని సూచించారు. అలాంటి అవకాశాన్ని శ్రీకాకుళం జిల్లా పొందూరుకు చెందిన కార్మికులు దక్కించుకున్నారు. ఎప్పటి నుంచో నేత పనే వృత్తిగా భావిస్తున్న ఇద్దరు వ్యక్తులను ప్రధాని కార్యాలయం నుంచి ఆహ్వానం అందింది. స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు రావాలని సమాచారం అందించారు. వాళ్లు ఢిల్లీ బయల్దేరి వెళ్లనున్నారు. పొందూరకు చెందిన 50 ఏళ్ల బల్ల భద్రయ్యకు, జల్లేపల్లి సూర్యకాంతానికి ఆహ్వానం అందింది. 35 ఏళ్ల నుంచి నేత పని చేస్తున్న భద్రయ్య 100 కౌంటర్ బంగారు అంచు కలిగిన పంచెలు నేయడంలో దిట్ట. సూర్యాకాంతం దారం తీయడంలో మంచి పనిమంతురాలు. భద్రయ్య తన భార్య లక్ష్మి, సూర్యకాంతం ముగ్గురు కలిసి ఢిల్లీ వెళ్లనున్నారు. వీళ్ల ముగ్గురు ఎర్రకోటలో జరిగే వేడుకకు ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు. మాజీ ప్రధానులు, ఇతర దేశాల ప్రతినిధులు కూర్చునే ఏరియాలోనే వీళ్లకు సీట్లు ఇచ్చారు. స్వాతంత్ర్యపోరాటంలో ఖాదీది కీలక పాత్ర అని చెప్పిన కేంద్రం దేశవ్యాప్తంగా 75 మంది కార్మికులు ఈ వేడుకలకు ఆహ్వానిస్తోంది.

## మాటూరు పేటలో పిచ్చికుక్క దాడి



మధిర రూరల్ ఆగస్టు 13 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో మాటూరు పేట గ్రామంలో ఆదివారం నాడు పిచ్చుకుక్కల దాడిలో ఇద్దరు కు గాయాలు గత రెండు రోజులుగా మాటూరు పేట గ్రామంలో పిచ్చికుక్క స్వైర విహారం చేస్తూ ఇద్దరు యువకులకు, ఒక బాలుడికి తీవ్ర గాయాలు అయ్యాయి.చిలువేరు అజయ్ కుమార్ అనే బాలుడినీ సాదం రామకృష్ణ, తోట వెంకటేశ్వర్లు అనే ఇద్దరు యువకులను దాడి చేసి పిచ్చికుక్క గాయపరిచింది. ఆదివారం కావడంతో పిల్లలు ఇంటి దగ్గరే ఉండటంతో తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు అధికారులు. గ్రామ సెక్రటరీ స్పందించి పిచ్చికుక్కను చంపి వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు



మధిర ఆగస్టు 13 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిరోజు ఉదయం 5:30 కు నిత్య శ్రీ గణపతి హోమము నిర్వహించబడుచున్నది స్వామి అయ్యప్ప దేవాలయంలో ప్రతి మంగళవారం సుబ్రహ్మణ్య స్వామి పూజ కార్యక్రమం బుధవారం నాడు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు అదేవిధంగా శుక్రవారం నాడు మాలికాపూర్ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ కమిటీ వారు తెలిపారు ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయాన్నే గణపతి హోమం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు అదే విధంగా మంగళవారం నాడు సుబ్రమణ్య స్వామికి బుధవారం నాడు శుక్రవారం నాడు మాలికాపూర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తులకు ఈ పూజలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని అదేవిధంగా .విద్యాభివృద్ధి ,ఉన్నత విద్యాభివృద్ధి, విదేశీ విద్యాభివృద్ధి ,ఆరోగ్య అభివృద్ధి, ఉద్యోగ అభివృద్ధి, వ్యాపార అభివృద్ధి ,వ్యవసాయ అభివృద్ధి లలో ఎదురవు అన్ని విఘ్నములు నివారణ కొరకు శ్రీ గణపతి హోమం నిర్వహించబడును మంగళవారం నాడు సుబ్రహ్మణ్యస్వామి బుధవారం నాడు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి విఘ్నేశ్వర స్వామి శుక్రవారం నాడు మాలిగాపూర్వ అమ్మవారి పూజలు నిర్వహించి స్వామివారి కృప పాత్ర కాగలరని అర్చకులు తెలిపారు ఈ కార్యక్రమంలో .భక్తులు ఈ పూజా పాల్గొని స్వామి తీర్థప్రసాదములు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కాగలరు మధిర శ్రీ ధర్మశాస్త్ర శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం వారు తెలిపారు,

## ఎస్ఐ ఫలితాలలో ఎంకేఆర్ ఫౌండేషన్ ప్రభంజనం



ఇబ్రహింపట్నం ఆగస్టు 13 ప్రజాపాలన ప్రతినిది :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి నిర్వహించిన ఎంకేఆర్ ఫౌండేషన్ పోలీసు ఉద్యోగుల శిక్షణ శిబిరంలో ఎస్ఐ శిక్షణ పొంది ఎంపికైన అభ్యర్థులు ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గారిని కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు, ఎమ్మెల్యే వారికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు,ఏ ప్రభుత్వ ఉద్యోగం నోటిఫికేషన్ అయిన నియోజకవర్గంలో ఉన్న యువకులకి అత్యధిక ఉద్యోగులు రావడం చాలా సంతోషకరమైన విషయమని, ఎంకే అర్ ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువకులకు,యువతకి,విద్యార్థులకు మరిన్ని సేవలు చేసే విధంగా తన వంతు కృషి చేస్తానని,రానున్న సంవత్సరాలలో నియోజకవర్గంలో ఉన్న చదువుకున్న ప్రతి ఒక్క యువతి,యువకులకు రానునా స్థానిక ప్రభుత్వ ప్రైవేటు కంపెనీలలో 30 వేల ఉద్యోగాల కల్పించడం కోసం భవిష్యత్ కార్యాచరణ,ఉద్యోగాల కోసం ప్రత్యేకంగా రూపకల్పన చేస్తున్నానని వారు తెలిపారు.అనంతరం తరగతులు నిర్వహించిన వెంకట్ సార్ గారికి, ఫౌండేషన్ వాలంటరీస్ ని సన్మానించారు.కార్యక్రమంలో ఎంకెఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, నాయకులు పి.రమేష్ పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ సిబ్బంది పని తీరును తనిఖీ చేసిన వైద్యుల బృందం



మధిర రూరల్ ఆగస్టు 13 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా మండలంలో ఆదివారం నాడు ఆరోగ్య సిబ్బంది పనితీరును తనిఖీ భాగంగా ఇంటింటికి తిరిగి బోధ వ్యాది మాత్రలు మ్రింగించే కార్యక్రమంను పిహెచ్సి వైద్యులు డా పృథ్వీ ద్వారా డబ్ల్యూ హెచ్ఓ బృందం డా రాజేంద్ర కుమార్ సింగ్ మడుపల్లి ఎస్సి కాలనీ నందు ఆదివారం సందర్శించి ఫీల్డ్ పారా మెడికల్ సిబ్బంది కి పలు సూచనలు ఇచ్చారు. ఈ పదిరోజులు హౌస్ టూ హౌస్ ఎవరు మిగిలి పోకుండా అందరూ టాబ్లెట్ లు మ్రింగె విధంగా పూర్తి చేయాలి అని వివరించారు ఈకార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది లంకా కొండ య్య ఎఎన్ఎమ్ లు లీలా, సునీలా హెచ్ఎ నాగేశ్వరావు ఆశ వర్క్ లు అంజమ్మ నిర్మల సునీత,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# 47లో బద్రి హీరోయిన్ కు బిగ్ హిట్



పవన్ కళ్యాణ్ భద్రి సినిమాలో హీరోయిన్ గా చేసిన అమీషా పటేల్ ని అంత ఈజీగా ఎవరూ మరిచిపోరు. ఆమె కెరియర్ ఆరంభంలో భద్రి సినిమాలో నటించి సూపర్ హిట్ అందుకుంది. తరువాత హిందీలో గద్దర్ మూవీతో హిట్ పడటంతో స్టార్ హీరోయిన్ గా మారిపోయి అక్కడ వరుస అవకాశాలతో దూసుకుపోయింది. ఏకంగా దశాబ్ద కాలం స్టార్ హీరోయిన్ గా బాలీవుడ్ లో చక్రం తిప్పింది. తెలుగులో కూడా మధ్యలో మహేష్ బాబుతో నాని, ఎన్టీఆర్ తో నారసింహుడు సినిమాలలో నటించింది. ఈ రెండు డిజాస్టర్ అయ్యాయి. రెండు దశాబ్దాలుగా హీరోయిన్ గా తన ప్రస్తానం కొనసాగిస్తోన్న ఈ అందాల భామ లేటు వయస్సులో ఇన్ స్టాగ్రామ్ లో హాట్ బాంబ్ గా మారిపోయింది. కుర్ర హీరోయిన్స్ కి పోటీ ఇస్తూ అందాల ప్రదర్శనలో ఎలాంటి హద్దులు పెట్టుకోకుండా తనని తాను షోకేస్ చేసుకుంటోంది. 47 ఏళ్ళ వయస్సులో వన్నె తగ్గని అందాలతో అమీషా పటేల్ చేసే గ్లామర్ షోకి విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. ఇంత వయస్సు వచ్చిన ఆమె ఇంకా పెళ్లి చేసుకోలేదు. నటిగానే కెరియర్ ని మరింత బిల్డ్ చేసుకునే పనిలో ఉన్నారు. తాజాగా గద్దర్ కి సీక్వెల్ గా వచ్చిన గద్దర్ 2తో ఆమె మళ్ళీ హీరోయిన్ గా ప్రేక్షకుల ముందుకి వచ్చింది. ఈ సినిమాలో సన్నీడియోల్ హీరో. 2001లో లవ్ అండ్ యాక్షన్ మూవీగా గద్దర్ వచ్చింది. దానికి సీక్వెల్ గానే గద్దర్ 2 తాజాగా రిలీజ్ అయ్యింది. మొదటి సినిమా హిట్ కారణంగా సీక్వెల్ పైన మంచి హైప్ ఉంది. దీంతో అవుట్ డేటెడ్ యాక్టర్స్ అయిన కూడా మొదటి రోజు ఈ చిత్రం ఏకంగా 40 కోట్లు కలెక్ట్ చేసింది.

అయితే ఈ సినిమా కథ, కథనం కూడా రొటీన్ స్టైల్ లో ఉందనే మాట వినిపిస్తోంది. వీకెండ్ మూడు రోజులు ఈ చిత్రానికి కొంత వరకు ఆదరణ వస్తుందని భావిస్తున్నారు. ఈ మూవీ హిట్ అయితే మాత్రం అమీషా పటేల్ కి మళ్ళీ నటిగా అవకాశాలు పెరిగే ఛాన్స్ అయితే ఉంది. హీరోయిన్ గా కాకపోయిన మంచి ప్రాధాన్యత ఉన్న పాత్రలు దొరుకుతాయి. మరి అమీషా పటేల్ కి గద్దర్ 2 ఏ విధంగా ఉపయోగపడుతుందనేది చూడాలి.

# "సలార్" టీం సైలెన్స్ వెనుక కారణం?




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా శృతి హాసన్ హీరోయిన్ గా సెన్సేషనల్ మాస్ దర్శకుడు ప్రశాంత్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం "సలార్" కోసం అందరికీ తెలిసిందే. మరి నీల్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా వస్తున్నా ఈ చిత్రంపై భారీ హైప్ ఉండగా రీసెంట్ టీజర్ తో అయితే దానిని మరో స్థాయికి తీసుకెళ్లారు. ఇక ఇదిలా ఉండగా ఈ చిత్రం టీజర్ తర్వాత నుంచి మళ్ళీ మేకర్స్ నుంచి అయితే ఎలాంటి అప్డేట్ లేదు.దీనితో అంతా అవైటెడ్ గా సినిమా ఫస్ట్ సింగిల్ కోసం ఎదురు చూస్తున్నారు కానీ చిత్ర యూనిట్ సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు తప్ప అప్డేట్స్ పరంగా ఏమీ యాక్టీవ్ గా లేరు. అయితే ఈ సైలెన్స్ అంతా ఎందుకు అనే ప్రశ్నలు ఇపుడు వస్తున్నాయి. వీటితో మళ్ళీ సినిమా గాని పోస్ట్ పోన్ చేస్తున్నారా అన్నట్టు రూమర్స్ కూడా మెల్లగా స్టార్ట్ అవుతున్నాయి. మరి ఇంత కాలం మైంటెన్స్ చేసిన సైలెన్స్ దేనికోసం అనేది తెలియాల్సి ఉంది.

# "బిగ్ బాస్" హౌస్.."గుంటూరు కారం"..!




ప్రస్తుతం మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల అలాగే మరో షైనింగ్ హీరోయిన్ మీనాక్షి చౌదరిలు నటిస్తున్న సాలిడ్ మాస్ ఎంటర్టైనర్ చిత్రమే "గుంటూరు కారం". మరి మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న ఈ చిత్రం మళ్ళీ రీస్టార్ట్ కానుండగా మరో ఊహించని వార్త అయితే ఈ చిత్రం నుంచి ఇప్పుడు వైరల్ గా మారింది.ఇప్పటికే గడిచిన ఈ కొన్ని నెలల్లో ఒకోసారి ఒకోకరు సినిమా నుంచి బయటకి వెళున్నట్టుగా వార్తలు బయటకి వచ్చాయి. అయితే వీరిలో పూజా హెగ్డే బయటకి వెళ్లిన వార్తలు అధికారికం కాగా వీరితో పాటుగా సినిమాటోగ్రాఫర్ అలాగే కూడా తప్పుకున్న వార్తలు బయటకి వచ్చాయి.అయితే లేటెస్ట్ గా ప్రముఖ ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లు కూడా ఇపుడు సినిమా నుంచి బయటికి వచ్చారని కొన్ని రూమర్స్ బయటికి రావడంతో ఇది గుంటూరు కారం సినిమా షూటింగ్ లా లేదు ఏదో బిగ్ బాస్ షో లో ఒకో వీక్ ఎలిమినేషన్ అవుతున్నట్టుగా ఇలా వెళ్లిపోతున్నారు ఏంటి ఒకోకరు అని సోషల్ మీడియాలో కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ రూమర్స్ ప్రస్తుతానికి అనధికారికం కావున అధికారిక క్లారిటీ వస్తే కానీ నిజం ఏంటి అనేది తెలీదు.

# వరుణ్ తేజ్, లావణ్య పెళ్లి.. మరో ట్విస్ట్?

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి ప్రేమించుకొని పెళ్లి పీటలు ఎక్కడానికి రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి ఎంగేజ్మెంట్ హైదరాబాద్ లో జరిగింది. కుటుంబం సభ్యుల సమక్షంలోనే ఎంగేజ్మెంట్ నిర్వహించారు. ఇద్దరు ప్రస్తుతం ఉన్న సినిమాలు పూర్తయిన వెంటనే పెళ్లి జరుగుతుందని ప్రచారం నడిచింది. అలాగే ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్ ప్లాన్ చేసుకున్నట్లు గతంలోనే క్లారిటీ ఇచ్చారు. వెన్యూ కూడా ఖరారు చేసి ఆగష్టు 24, 25 తేదీలలో పెళ్లి ఉంటుందని ప్రకటించారు. అయితే పెళ్ళికి ఇంకా చాలా తక్కువ సమయం ఉంది. కానీ మెగా ఫ్యామిలీలో ఎలాంటి హడావిడి లేదు. అందరూ సైలెంట్ గా ఎవరి యాక్టివిటీస్ లో వారు బిజీగా ఉన్నారు. వరుణ్ తేజ్ గాండీవదారి అర్జున మూవీ రిలీజ్ కి రెడీ అవుతోంది. నిజానికి మెగా ఫ్యామిలీలో పెళ్లి వేడుక చాలా గ్రాండ్ గా ప్లాన్ చేసుకుంటారు. అది కూడా డెస్టినేషన్ వెడ్డింగ్ కాబట్టి కచ్చితంగా సందడి ఉంటుంది. పెళ్లికి పది రోజుల ముందు నుంచి సంప్రదాయ పెళ్లి తంతు మొదలవుతుంది. పెళ్లి శుభలేఖలు కూడా ఈపాటికే ముందించేసి ఉండాలి. అయితే ఇవేమీ కూడా ప్రస్తుతం కనిపించడం లేదు. దీంతో వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి పెళ్లి వాయిదా పడిందని అందరూ భావిస్తున్నారు. అధికారికంగా మెగా ఫ్యామిలీ నుంచి ఎలాంటి క్లారిటీ రాకపోయిన కూడా ప్రస్తుత వాతావరణం చూస్తుంటే అలానే కనిపిస్తోంది. అటు లావణ్య త్రిపాఠి ఫ్యామిలీ నుంచి కూడా ఎలాంటి స్పందన లేదు. పెళ్లి డేట్ ఫిక్స్ చేసిన కూడా నిహారిక విడాకులు అయిన కొద్ది రోజులకే మరల ఈ సెలబ్రేషన్ అంటే బాగుండదు అని భావించి నాగబాబు అభ్యర్ధన మేరకు పెళ్లి వాయిదా వేసినట్లు తెలుస్తోంది. నిహారిక ప్రస్తుతం విడాకుల డిప్రెషన్ నుంచి బయటకొచ్చే పనిలో ఉంది. దానికోసం ఫ్రెండ్స్ తో కలిపి వెకేషన్స్ కి వెళ్తూ కంప్లీట్ గా ఆ మూడ్ నుంచి బయటపడాలని భావిస్తోంది. మెగా ఫ్యామిలీ కూడా నిహారికకి మానసిక స్థైర్యం ఇస్తున్నారు. కంప్లీట్ గా విడాకుల మూడ్ నుంచి ఫ్యామిలీ మొత్తం బయటకొచ్చాక టైం చూసుకొని పెళ్లి డేట్ ఫిక్స్ చేయాలని అనుకుంటున్నారంట. అందుకే ప్రస్తుతం అనుకున్న డేట్స్ క్యాన్సిల్ చేసి పెళ్లి వాయిదా వేసినట్లు తెలుస్తోంది. లావణ్య, వరుణ్ తేజ్ కూడా దీనికి సమ్మతించినట్లు టాక్.



# అనిల్ సుంకర.. ఎన్ని డిజాస్టర్స్ అంటే..



టాలీవుడ్ లో నిర్మాతలుగా సక్సెస్ ఫుల్ కెరియర్ ని కొనసాగించడం అందరికి సాధ్యం కాదు. ఇక్కడ వచ్చే నష్టాలని తట్టుకొని నిలబడాలి. ఒక సినిమా సూపర్ హిట్ అయ్యి మంచి లాభాలు తీసుకొస్తే వెంటనే రెండు మూడు సినిమాలు ఫ్లాప్ అయ్యి కోట్లలో నష్టపోవాల్సి వస్తుంది. అయితే లెక్కలు సరిచేసుకుంటూ అన్ని రకాల బడ్జెట్ లలో సినిమాలు చేస్తూ వెళ్తే ఎక్కువ కాలం లీడ్ చేయవచ్చని దిల్ రాజు ప్రూవ్ చేశారు. అలాగే రామానాయుడు, అల్లు అరవింద్ లాంటి వారు స్టార్ ప్రొడ్యూసర్స్ గా ఇప్పటికి కొనసాగుతున్నారు. అశ్వినీదత్ లాంటి స్టార్ నిర్మాత నష్టాల నుంచి గట్టెక్కడానికి కొన్నేళ్లు సినిమాలు చేయలేదు. ఇప్పుడు అనిల్ సుంకర గురించి మాట్లాడుకుంటే బాద్ షా సినిమాతో సినీ నిర్మాతగా తన కెరియర్ స్టార్ట్ చేశారు. స్టార్ హీరోలతో ఓ వైపు మూవీస్ చేస్తూనే మరో ఎండ్ లో లో బడ్జెట్ సినిమాలు కూడా చేస్తూ స్టార్ ప్రొడ్యూసర్ గా ఎదిగారు. కెరియర్ లో చాలా ఫ్లాప్ సినిమాలు పడిన కూడా భారీగా నష్టాలు మాత్రం తీసుకురాలేదు. అయితే గత రెండేళ్లలో అనిల్ సుంకర నుంచి నాలుగు డిజాస్టర్స్ వచ్చాయి. చివరిగా సూపర్ స్టార్ మహేష్ బాబుతో సరిలేరు నీకెవ్వరూ సినిమాతో హిట్ కొట్టిన అనిల్ సుంకర తరువాత అల్లరి నరేష్ బంగారు బుల్లోడుతో డిజాస్టర్ పర్వం స్టార్ట్ అయ్యింది. వెంటనే మహా సముద్రం రూపంలో బిగ్గెస్ట్ డిజాస్టర్ ఖాతాలో పడింది. ఈ సినిమా భారీ లాస్ ని అందించింది. ఈ ఏడాది అఖిల్ ఏజెంట్ సినిమా అయితే అనిల్ సుంకరని కోలుకోలేని విధంగా దెబ్బతీసింది. ఈ చిత్రంతో ఏకంగా 50 కోట్ల వరకు ఆయన నష్టపోయారు. పెట్టిన పెట్టుబడిలో 10 శాతం కూడా రికవరీ రాలేదు. ఆ స్థాయిలో ఏజెంట్ నిర్మాతని దెబ్బతీసింది. మెగాస్టార్ భోళా శంకర్ సినిమాతో కోలుకుంటానని అనిల్ సుంకర హోప్ తో ఉన్నారు.

# మిలియన్ డాలర్ ప్రశ్నగా చిరు నెక్ట్స్!



మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం "భోళా శంకర్" తో ఈ ఏడాదిలో మరోసారి ఆడియెన్స్ ని పలకరించిన సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రం అయితే అనుకున్న రేంజ్ లో సక్సెస్ ని అందుకునేలా లేదు. అయితే ఈ చిత్రం పక్కన పెడితే ఇక నెక్ట్ మెగాస్టార్ నుంచి ఏ ప్రాజెక్ట్ అధికారికంగా అనౌన్స్ చేస్తారు అనేది ఇప్పుడు అందరిలో ఆసక్తిగా మారింది. మళ్ళీ మెగాస్టార్ ఓ రీమేక్ తోనే వస్తారా లేక ప్రెజెంట్ ట్రెండ్ ఎదురు చూస్తున్న స్ట్రైట్ సబ్జెక్ట్ తో వస్తారా అనేది మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. దీనితో ఈ ఒక్క విషయంలో మాత్రం మెగా ఫ్యాన్స్ సహా మూవీ లవర్స్ కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి దీనిపై అయితే ఓ క్లారిటీ మెగాస్టార్ బర్త్ డే నాటికి వచ్చే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. మరి ఈ ఆగస్ట్ 22కి మెగాస్టార్ ఫ్యాన్స్ కి ఎలాంటి అప్డేట్ ఇస్తారో వేచి చూడాలి.

మాస్టర్ కీ టీవీ ఛానల్
మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం
మీ వార్తకు మీరే యజమాని..!
ప్రస్తుతం తెలుగు రాష్టాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.
ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.
ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.
ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.
మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.
మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.
పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.
రండి..! కదలి రండి..!
వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989